వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 63 విశాఖపట్నం, 13 డిసెంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఆంధ్ర వైద్య కళాశాల నూరవ బ్యాచ్ విద్యార్థులకు కలెక్టర్‌చే తెల్లకోట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైద్య విద్యార్థులు విద్యానంతరం సంతృప్తికరమైన జీవితాన్ని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. సోమవారం ఉదయం ఆంధ్రామెడికల్ కాలేజీలో ''సెంటినరీ బ్యాచ్ వైట్ కోట్ శర్మనీ'' సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1923 సం. లో ఆంధ్రామెడికల్ కాలేజ్ ప్రారంభమైందని, నేడు వందవ బ్యాచ్ (సెంటినరీ బ్యాచ్)250 మంది విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. గతంలో తాను కూడా కర్నూలు మెడికల్ కాలేజ్ విద్యార్థిని , తదుపరి సివిల్స్ వ్రాసానని అన్నారు. మెడికల్ రంగంలో మరియు నాన్-మెడికల్ రంగంలో జీవితానికి ఎంతో తేడా ఉంటుందని అన్నారు. డాక్టర్ వృత్తికి (వైట్ కోట్ జాబ్) సంఘంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సలహాలు, సూచనలు విద్యార్థులు తీసుకొని భవిష్యత్తులో మంచి డాక్టర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కాలేజీలో అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, అధునాతన వైద్య పరికరాలు ఉన్నాయన్నారు. కొత్త కొత్త టెక్నికల్ విషయాలను తెలుసుకుంటూ మెడికల్ కమ్యూనిటి, పబ్లిక్‌కు మరింత సేవ చేయాలన్నారు. వైద్యరంగం ఒక మంచి ప్రొఫెసనని విద్య పూర్తి అయిన తరువాత పేద వారికి, నిరుపేద పేషెంట్లకు సంతృప్తికరమైన వైద్యాన్ని సహృదయ భావంతో అందించాలని అన్నారు. భవిష్యత్తులో మంచి డాక్టర్లగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాక్షించారు.

ఎ.ఎం.జి. ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు మాట్లాడుతూ ఆంధ్రామెడికల్ కాలేజ్ ఆంధ్రప్రదేశ్ లో అతి పురాతనమైందన్నారు. తాను కూడా ఇదే కాలేజీలో కష్టపడి చదివి నేడు ఈ స్థాయికి చేరుకున్నామన్నారు. ప్రస్తుత విద్యార్థులు కష్టపడి వైద్య విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు.

ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చివరగా కొత్తగా చేరిన వైద్య, విద్యార్థులకు వైట్ కోట్ ను తొడిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు జ్ఞాపికను బహుకరించి సత్కరించారు.

ఈ సమావేశంలో కే.జి.హెచ్. సూపరింటెండెంట్ డా.ఎ.మైధిలి, ఆంధ్రామెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.రాజేంద్ర ప్రసాద్, డిప్యూటి సూపరింటెండెంట్ డా.వై. గనసుందర రాజు, డాక్టర్స్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డైట్ కళాశాల వార్షికోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అవకాశాలు అందిపుచ్చుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని మిజోరం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(డైట్) కళాశాలలో "వైబ్రంట్ డైట్ 2022" పేరుతో కళాశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హరిబాబు కు మాజీ మంత్రి, డైట్ కళాశాల ఫౌండర్ ఛైర్మన్ దాడి వీరభద్రరావు, డైట్ కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మేళ తాళాలతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే వార్షికోత్సవ వేడుకలను గవర్నర్ హరిబాబు జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ కళాశాల వార్షికోత్సవ దినోత్సవం అంటే విద్యార్థులకు పండగ రోజు వంటిదన్నారు. రాష్ట్రంలో గల ఇంజనీరింగ్ కళాశాలలో డైట్ కళాశాల 4వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే డైట్‌లో చదివే క్వాలిటీ విద్యనందించి విద్యార్థులకు మంచి ప్లేస్‌మెంట్స్ కల్పించడం సంతోషకరమన్నారు. గతంలో మేము చదువుకొనే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉండేదికాదని, అప్పట్లో ల్యాండ్ ఫోన్ కనెక్షన్ కావాలన్నా దరఖాస్తు చేసుకున్న ఐదేళ్ల తరువాత వచ్చేదని, నేడు 5 నిముషాల్లో సిమ్ కార్డు పొందే అవకాశం ఉందని, దీంతో మొబైల్ ద్వారానే ఎన్నో తెలుసుకొని పరిజ్ఞానం నేడు ఏర్పడిరదన్నారు. నేటి ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించుకొని మీరంతా మంచి ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే భారత దేశాన్ని ప్రపంచంలో మంచి అభివృద్ధి సాధించిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఎంతో కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వారా మనకు కావాల్సిన అవసరాలన్నీ మనమే స్వయంగా తయారు చేసుకొనేలా పలు సంస్కరణలు ప్రధాని రూపొందిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా గతంలో 2 మొబైల్ కంపెనీలు మాత్రమే భారత్‌లో ఉంటే నేడు సుమారు 200 మొబ్కెల్స్ తయారీ కంపెనీలు ఉన్నాయన్నారు. దీంతో ఇతర దేశాలకు కూడా భారత్ నుంచి ఎగుమతులు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానంగా పెట్రోల్, డీజిల్ ను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం వలన విదేశీమారకద్రవ్యం ఖర్చు పెరిగిపోవడంతో దేశం ఆర్థికంగా ఇబ్బందులుపడుతుందని, దీనిని తగ్గించేందుకు చెరకు, వరి, మొక్కజొన్న వంటి ఇతర ఆహార ధాన్యాల ద్వారా ఇథనాల్ తయారీ ని పెంచేందుకు ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని, దీంతో పెట్రోల్, డీజిల్ కు పెట్టే ఖర్చును తగ్గించి విదేశీ మారకద్రవ్యాన్ని తగ్గించవచ్చన్నారు. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిలో భాగంగా సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకొనే వారికి సబ్సిడీలు కల్పిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. దీనికి అందరూ సహకరిస్తే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా మన దేశంలో ఎక్కువ పెంచుకొని థర్మల్ విద్యుత్‌ను తగ్గించుకోవచ్చన్నారు. కళాశాల ద్వారా నిర్వహించే ఎన్‌ఎస్‌ఎస్ వంటి ప్రోగ్రామ్స్ ద్వారా గ్రామాలలో సోలార్ విద్యుత్‌పై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. రాబోయే కొద్దిరోజుల్లోనే అమెరికా, చైనా తరువాత ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో భారతదేశం మూడవస్థానంలో ఉంటుందని హరిబాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ హరిబాబు తో తనకు గత 30 ఏళ్లుగా మంచి అనుబంధం ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్ర గవర్నర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నియామకం అయిన ఏకైక వ్యక్తి హరిబాబు అన్నారు. మంచి వ్యక్తిత్వం కలిగిన

(మిగతా 2లో)

## విమ్స్‌లో ఉచితంగా పిఆర్‌పి చికిత్స



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హనుమంతువాక జంక్షన్‌లో గల విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారికి పిఆర్‌పి చికిత్స ఉచితంగా అందజేస్తున్నట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలియజేశారు. గుంటూరుకు చెందిన ప్రఖ్యాత ఎముకల వైద్యులు డాక్టర్ ఎస్.అమర్‌నాథ్ రీజిన్ టెక్నాలజీ ద్వారా పిఆర్‌పి పరికరాన్ని రూపొందించారు. ఈ పరికరానికి భారత ప్రభుత్వం పేటెంట్ హక్కులు కల్పించింది.

యాపరేటస్ అండ్ ఎక్లోజ్డ్ ఎక్స్‌ట్రాక్షన్ సిస్టం ఫర్ ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా అనే పేరు గల పిఆర్‌పి పరికరం ద్వారా మానవ శరీరంలో ఎముకలు, కీళ్లు, బలహీనంగా ఉన్న ప్రదేశానికి అదే వ్యక్తి యొక్క రక్తం నుండి సేకరించిన ప్లేట్‌లెట్లను ప్రవేశపెట్టి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తారు. ప్రస్తుతం ఈ పిఆర్‌పి చికిత్సా విధానం అన్ని కార్పొ రేట్ ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉండగా కనీసం పది వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారు. విమ్స్‌లో ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారికి ఉచితంగాను, లేని వారికి నామా మాత్రపు రుసుముతోను ఈ చికిత్స అందుబాటులోకి వచ్చిందని రీజన్ టెక్నాలజీస్ మీడియా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.రావు తెలియజేశారు. కస్టమర్ కేర్ నంబర్ 99899 72555 ద్వారా పిఆర్‌పి పరికరాలు, ఉపకరణాలు గురించి మరెన్ని వివరాలు తెలుసుకోవచ్చని సంబంధిత కిట్ మరియు యూనిట్ పొందవచ్చని, మేక్ ఇన్ ఇండియా ద్వారా ప్రతిష్టాత్మకంగా డాక్టర్ అమర్ నాథ్ ఈ పరికరాన్ని రూపొందించారని డాక్టర్ ఎస్.వి.రావు తెలియజేశారు.








INTELLECTUAL PROPERTY INDIA
PATENTS | DESIGNS | TRADE MARKS
GEOGRAPHICAL INDICATIONS

क्रमांक : 044135713
SL No :

भारत सरकार
GOVERNMENT OF INDIA
पेटेंट कार्यालय
THE PATENT OFFICE
पेटेंट प्रमाणपत्र
PATENT CERTIFICATE
(Rule 74 Of The Patents Rules)

| | | |
|---|---|---|
| पेटेंट सं. / Patent No. | : | 381943 |
| आवेदन सं. / Application No. | : | 202041035653 |
| फाइल करने की तारीख / Date of Filing | : | 19/08/2020 |
| पेटेंटी / Patentee | : | 1.Dr.Inuganti Venkata Renuka 2.Dr.Surath Amarnath |

प्रमाणित किया जाता है कि पेटेंटी को उपरोक्त आवेदन में यथाप्रकटित APPARATUS AND A CLOSED EXTRACTION SYSTEM FOR PLATELET RICH PLASMA नामक आविष्कार के लिए, पेटेंट अधिनियम, १९७० के उपबंधों के अनुसार आज तारीख 19th day of August 2020 से बीस वर्ष की अवधि के लिए पेटेंट अनुदत्त किया गया है।

It is hereby certified that a patent has been granted to the patentee for an invention entitled APPARATUS AND A CLOSED EXTRACTION SYSTEM FOR PLATELET RICH PLASMA as disclosed in the above mentioned application for the term of 20 years from the 19th day of August 2020 in accordance with the provisions of the Patents Act,1970.

THE PATENT OFFICE GOVT.OF INDIA

अनुदान की तारीख : 16/11/2021
Date of Grant

पेटेंट नियंत्रक
Controller of Patent

Note. - The fees for renewal of this patent, if it is to be maintained will fall / has fallen due on 19th day of August 2022 and on the same day in every year thereafter.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్లలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013128088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఘనంగా డైట్ కళాశాల వార్షికోత్సవం

వ్యక్తి హరిబాబు అని, శాసనసభాపక్ష నేతగా ఉన్నప్పుడుకూడా రాష్ట్రస్థాయిలో సమస్యలను సున్నితంగా ఎత్తిచూపే వారన్నారు. అలాగే ఎంపీగా కూడా హరిబాబు ప్రాంతీయ, జాతీయ సమస్యలపై స్పందించే వారన్నారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు సిల్వర్ మెడల్స్, కళాశాలలో చదివి మంచి ప్లేస్‌మెంట్స్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను హరిబాబు చేతులమీదుగా సత్కరించి అభినందించారు. అలాగే హరిబాబును మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రత్నాకర్ లు శాలువాతో ఘనంగా సత్కరించి మెమోంటోలను అందజేశారు. డ్కైట్ కళాశాల చ్కైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ 2006లో ప్రారంభించిన డ్కైట్ కళాశాల దిన దినాభివృద్ధి చెందుతూ నేడు సుమారు 2500 మంది విదార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారన్నారు. అలాగే వరుసుగా రెండవసారి ఫోర్త్‌స్టార్ రేటింగ్‌ను డ్కైట్ కళాశాల పొందడం అభినందనీయమని, దీనికిగాను కళాశాల అధ్యాపక బృందం చేసున్న కృషి అభినందనీయమన్నారు. జెఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ జీవీఆర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యనందిస్తున్న డైట్ కళాశాల భవిష్యత్‌లో మరింత వృద్ధి చెందాలన్నారు. విద్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో విప్లవాత్మక మార్పులు చేపట్టాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. అలాగే నేడు మంచి పొజిషన్‌లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని మంచి స్థానానికి మీరంతా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డైట్ కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొణతాల నీలిమాభాస్కర్, పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ చల్లా నరసింహం, వైస్ ప్రిన్సిపల్, ప్రోగ్రాం కన్వీనర్ వైకుంఠరావు, అధ్యాపకులు, విదార్థులు పాల్గొన్నారు.

### జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ బ్రోచర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని చోడవరం నియోజకవర్గం అడ్డూరు గ్రామంలో అభివృద్ధి చేయనున్న లేఅవుట్ కి సంబంధించిన బ్రోచర్ ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆవిష్కరించారు. మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా అడ్డూరు ఎంఐజి లేఅవుట్ డిటిసిపి ఎమ్ఐజి ఆన్లైన్ వెబ్సైట్ ను ఆయన ప్రారంభించారు. లేఅవుట్ లో 165 ప్లాట్లు ఉంటాయని వాటిలో పది శాతం ప్రభుత్వ ఉద్యోగులకు, ఐదు శాతం ప్రభుత్వ పెన్షనర్లకు కేటాయిస్తారని చెప్పారు. విఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ ప్లాటు చదరపు గజం రూ.6500 ఉందని వీటిలో MIG-Iరూ.9.75 లక్షలు MIG-II రూ. 13 లక్షలు MIG-III రూ. 15.60 లక్షల గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఏపీవోలు మౌనిక వైవి రమణ ప్రణాళిక అధికారి శిల్ప తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరుగుతున్నాయని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా వెల్లడించారు. కలెక్టర్ కృతికా శుక్లా సోమవారం అధికారులతో కలిసి తాళ్లరేవు మండలంలో పర్యటించారు. తొలుత పోలేకుర్రు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ జరుపుతున్న తీరును పరిశీలించారు. ఆర్‌బీకే స్థాయిలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బీకే స్థాయిలో అందుబాటులో ఉంచిన గోనె సంచులను, ధాన్యం శాంపిళ్లను పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా వారికి అన్ని విధాలా సహాయంగా ఉండాలని సూచించారు. అనంతరం పి.మల్లవరంలో ఓ ఖాళీ స్థలంలో ఆరబెట్టిన ధాన్యం రాశులను కలెక్టర్ పరిశీలించారు. అక్కడి రైతుతో మాట్లాడారు. ఈ రైతు ధాన్యాన్ని మంగళవారం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రెండు రోజుల పాటు వర్షాలు కురిశాయని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలిస్తున్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం నమోదు కాలేదని.. ఒకవేళ ఎక్కడైనా రంగు మారినా, మొలకెత్తినా ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న విషయాన్ని తెలియజేసి.. రైతుల్లో విశ్వాసం నింపేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు వివరించారు. రెండు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1,15,000 మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల జరిపినట్లు తెలిపారు. అప్‌ల్యాండ్ ఏరియాలో తుని, తొండంగి తదితర ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయని.. ఇదే సమయంలో తాళ్లరేవు, కాజులూరు, కాకినాడ గ్రామీణం తదితర ప్రాంతాల్లో కొనుగోళ్ల ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. మిల్లుల నుంచి ఏదైనా సమస్య ఉంటే తహసీల్దార్ నేతృత్వంలోని బృందం వెంటనే పరిశీలించి, పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. రైతులకు అన్ని విధాలా తోడుగా ఉంటామని కలెక్టర్ కృతికా శుక్లా స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల డీఎం డి.పుష్పమణి, ప్రత్యేక అధికారి డీఎస్ సునీత, మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి తదితరులు ఉన్నారు.

## బాయ్స్ ఆర్.సి.యం సప్లమెంటరీ ఫీజులు ఎక్కడ కట్టాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బాయ్స్ ఆర్ సి యం పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్ష ఫీజులు ఎక్కడ కట్టాలని, ఆ విద్యార్థులకు పై చదువులు చదివే హక్కు లేదా అని ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు జిల్లా జాయింట్ కలక్టరును ప్రశ్నించారు. సోమవారం కలక్టరు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మొదటగా మండల విద్యా శాఖ అధికారిని అడుగగా మాకు తెలియదు అని చెప్పడంతో, జిల్లా విద్యా శాఖ అధికారి దగ్గరకు వెళ్లారు. డిఈఓ కలెక్టర్ స్పందనలో ఉండడంతో నేరుగా కలక్టరు కార్యాలయం వద్దకు చేరుకొని, కార్యాలయం బయట నిరసన చేపట్టారు. అనంతరం జెసికి వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలు మూసివేసే ప్రక్రియలో భాగంగా పార్వతీపురం బాయ్స్, గర్ల్స్ స్కూలు కూడా మూసివేసారని ఎంతోమంది పేద విద్యార్థులు ఈరోజు వరకు కూడా చదువులకు దూరంగా ఉండే పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు మూసివేసి వాటికి సంబంధించిన పత్రాలన్నింటిని గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ కు తరలించారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు సప్లమెంటరీ ఫీజులు కట్టుకునే అవకాశం కల్పించిందని తెలుసుకున్న విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టెందుకు ప్రభుత్వ గర్ల్స్ హై స్కూలకు వెళ్లగా, ఆ వెబ్ సైట్ మాకు తెలియదు, అని చెప్పడంతో, ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు గర్ల్స్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులును అడుగగా సప్లీమెంటరీ ఫీజు కట్టొచ్చు, కానీ ఆర్సియం విద్యార్థులకు అవకాశం లేదని విద్యాశాఖ అధికారులు చెబుతుండడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ఇదే విషయంపై జాయింట్ కలెక్టరుని కలిసి 30 మంది సప్రిమెంటరీ విద్యార్థుల భవిష్యతు అంధకారంలో పడనున్నదని, ప్రభుత్వం పరీక్ష ఫీజు ఆఖరి తేది 20 కి ఇచ్చిందని, ఈ లోగ ప్రత్యామ్నాయం చూపి పరీక్ష రాసే అవకాశం విద్యార్థులకు కల్పించాలని కోరగా ఉన్నత పై అధికారులతో సంప్రదించి ప్రత్యామ్నాయం వెంటనే చూపెడతామని అన్నారని అన్నారు. కానీ ఇది చాలా అన్యాయమని. రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలు మూసివేయడమే కాకుండా అక్కడున్న విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి అవకాశం కల్పించకపోవడం దారుణమని వెంటనే విద్యాశాఖ అధికారులు విద్యార్థుల పక్షాన నిర్లక్ష్య వైఖరి విడనాడి ప్రత్యమ్నాయి మార్గం చూపాలని, పరీక్ష ఫీజులు కట్టేందుకు రోజుల తరబడి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుట్టూ తిరుగుతున్న కనీసం స్పందించకపోవడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే ప్రధానోపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. భాస్కర్ విద్యార్థులు ఎన్. చందు, ఎ. వర్మ, బి. భారత్, కె మహేష్, డి కార్తీక్, ఎన్. దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో అభివృద్ధికి అవకాశం గల ప్రాంతాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి దయచేసి దీనికి సమాధానం ఇవ్వగలరు:

విశాఖపట్నం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో గల 3 నోడ్‌లలోబీ

(ఎ) చిత్తూరు (శ్రీ కాళహస్తి), కడప (కొప్పర్తి) అనే రెండు నోడ్‌లను మాత్రమే అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా?

(బి) అలా అయితే, వాటి వివరాలు.

(సి) ఇంతవరకు పైన పేర్కొన్న రెండు నోడ్‌లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏదైనా నిధులు వెచ్చించిందా.

(డి) అలా అయితే, దాని వివరాలు?

సమాధానం

రాష్ట్ర వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి

(శ్రీ సోమ్ ప్రకాష్)

(ఎ) & (బి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చిన అభ్యర్థన ప్రకారం నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ 2019, ఆగస్టు 30న జరిగిన సమావేశంలో VCIC యొక్క దశ-Iలో విశాఖపట్నం మరియు చిత్తూరు అధిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. కనుక వాటి అభివృద్ధికి ఆమోదం లభించింది. ఆ తర్వాత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీసీఐసీ అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల జాబితాలో కడప (కొప్పర్తి) ని కూడా అదనంగా చేర్చాలని కోరింది. ఆగస్టు 10, 2022న జరిగిన ప్రాజెక్ట్ రివ్యూ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం కొప్పర్తి మరియు విశాఖపట్నం మధ్య గల ప్రాంతాలను ప్రాధాన్యం గలవిగా పరిగణించాలని ఎన్‌ఐసీడీఐటిని ధృవీకరణ కోరింది. అలా గుర్తింపు పొందిన నోడ్స్ ప్రస్తుత స్థితి ఈ కింది విధంగా ఉంది.

(1) చిత్తూరు నోడ్:

8,967 ఎకరాలకు వివరణాత్మకమైన మాస్టర్ ప్లానింగ్ మరియు ప్రాథమిక ఇంజనీరింగ్ నిమిత్తం నవంబర్ 2020 లో కన్సల్టెంట్‌లను నియమించారు.

(2) కడప (కొప్పర్తి) నోడ్:

సెప్టెంబరు, 2020లో రాష్ట్ర ప్రభుత్వం భూమిని నిర్ధారించిన దాని ఆధారంగా, 4,085 ఎకరాలకు మాస్టర్ ప్రణాళిక మరియు ప్రాథమిక ఇంజనీరింగ్ నిమిత్తం నవంబర్, 2020లో కన్సల్టెంట్స్‌ని నియమించారు. అయితే ఫిబ్రవరి 2021లో ఈ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) ఉత్తరంలో 3165 ఎకరాలు మరియు దక్షిణ నోడ్‌లో 2595 ఎకరాలను కలుపుతూ మొత్తం ప్రాజెక్టు ప్రాంతాన్ని 5,760 ఎకరాలకు సవరించింది. NICDIT కింద నార్త్ నోడ్ మరియు సౌత్ నోడ్‌ను సొంతంగా అభివృద్ధి చేయాలని ముసాయిదా ప్రతిపాదించింది. అంతేకాదు.. సౌత్ నోడ్ కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం సైతం పొందింది.

(3) విశాఖపట్నం (నక్కపల్లి క్లస్టర్):

నక్కపల్లి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రెండు దశల్లో 4,316 ఎకరాల భూమిని గుర్తించింది. అంతేకాదు.. మొదటి దశలో భాగంగా 1120 ఎకరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (%ూణదీ%) నిధుల సహాయంతో చర్యలు సైతం చేపట్టింది. రెండు దశల్లోనూ ప్రాజెక్ట్ అభివృద్ధి సంబంధించిన కార్యకలాపాలు (వివరణాత్మక మాస్టర్ ప్లానింగ్ మరియు ప్రాథమిక ఇంజనీరింగ్) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

(సి) & (డి): VCIC యొక్క ప్రాజెక్టు అభివృద్ధి కార్యకలాపాలకు భారత ప్రభుత్వం రూ. 3.27 కోట్లు ఖర్చు చేసింది.

## జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్", "స్పందన"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, ఫోన్ కాల్స్ ద్వారా 26 ఫిర్యాదులు వచ్చినవి. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరింగ్ విభాగమునకు 12, పట్టణ ప్రణాళికా విభాగమునకు 6, రెవెన్యూ కు 2, ప్రజారోగ్యానికి & సివిఓ 4, యుసిడి కు 1, హార్టికల్చర్ కు 1, మొత్తము 26 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 61 ఫిర్యాదులు:

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 14, మూడవ జోనుకు 15, నాలుగవ జోనుకు 5, అయిదవ జోనుకు 8, ఆరవ జోనుకు 9, ఏడవ జోనుకు 1, ఎనిమిదవ జోనుకు 6, మెయిన్ ఆఫీసునకు 3, మొత్తము 61 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ %డ% హార్టికల్చర్ విభాగానికి 2, రెవెన్యూకు 8, ప్రజారోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్ కు 25, ఇంజనీరింగ్ కు 10, యుసిడికి 13 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, సిసిపి సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస రావు, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో గర్భిణులు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా పౌష్టికాహారం అందించబడుతున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎన్. సీతామహాలక్ష్మి తెలిపారు. నియమిత రోజులలో అన్నం గుడ్డు ఆకుకూర పప్పు ఎగ్ ఫ్రైడ్ రైస్ కూరగాయలతో సాంబారు, బీర, సొరకాయలు, మునగాకు, పాలకూర, పాలు అందజేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 6 గిరిజన సబ్ ప్లాన్ మండలాల్లో రక్తహీనత తగ్గించేందుకు వేరుశనగ బెల్లం చెక్కి రాగి పిండి బెల్లం ఎండు ఖర్జూరం అరకేజీ చొప్పున అందజేస్తున్నామన్నారు. రూరల్ అర్బన్ మండలాల్లో రాగి పిండి, జొన్నపిండి, అటుకులు కేజీ చొప్పున, సెనగ బెల్లం చెక్కి బెల్లం ఎండు ఖర్జూరం పావు కేజీ చొప్పున సరఫరా చేస్తున్నట్లు వివరించారు. 3 వాళ్ళు సం.ల లోపు వయసున్న పిల్లలకు బాలామృతం ప్యాకెట్ తో పాటు పాలు గుడ్లు టిహెచ్ఆర్ గా ఇస్తున్నట్లు చెప్పారు. గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి మెనూ ప్రకారం వండిన మధ్యాహ్న భోజనం చేసి వెళ్లాలని చెప్పారు. మహిళలు పిల్లలు సక్రమంగా భోజనాలు చేస్తున్నది లేనిది సూపర్వైజర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లయితే ఫోన్ నెంబర్ 9440392528కు లేదా 92493294 నంబర్ కు తెలియజేయాలన్నారు.

**పంచాంగం**

మంగళవారం 13-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. పంచమి రా. 09.19
నక్షత్రం : ఆశ్లేష రా. 02.31
వర్జ్యం : మ. 01.56 ల 03.43



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## మురికివాడల పునరుద్ధరణకు తరలింపే అవరోధం

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం కింద మురికివాడల పునరాభివృద్ధిలో భాగంగా కాంక్రీటు ఇళ్ళు నిర్మాణానికి కేవలం 3.52 శాతం ఇళ్ళ కేటాయింపులే జరిగాయి. ఈ పథకంలోని ఇతర అంశాలతో పోలిస్తే మరికివాడల పునరాభివృద్ధి ఎందుకు వెనుకబడింది అని సోమవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి పట్టణ, గృహనిర్మాణ శాఖ మంత్రిని ప్రశ్నించారు. దీనికి మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి జవాబిస్తూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ పథకంలో నాలుగు విభాగాల కింద పేదలకు గృహ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ నాలుగు విభాగాలు వాటి డిమాండ్‌కు అనుగుణంగానే ముందుకు సాగుతున్నాయి. ఇందులో బీఎల్‌సీ విభాగంలో కొత్తగా పెళ్ళయిన దంపతులు సొంత ఇల్లు కావాలనుకుంటే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి గృహ నిర్మాణ ప్రక్రియ మొదలవుతుంది. సీఎల్ఎస్ఎస్ విభాగం మాత్రం చురుగ్గా ముందుకు సాగుతోంది. అందుకు కారణం అది అత్యంత సరళతరమైనది కావడమే. సొంత ఇల్లు కావాలనుకునే యువ దంపతులు ముందుగా ఒక ఇంటిని గుర్తించి దాని కొనుగోలుకు బ్యాంక్ రుణం పొందాలి. ఈ రుణంలో ప్రభుత్వం రాయితీ ఇస్తుందని మంత్రి చెప్పారు. ఇక మురికివాడల పునరుద్ధరణ విభాగంలో అక్కడ భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు నిర్వాసితులను తాత్కాలికంగా వేరే చోటికి తరలించాల్సి ఉంటుంది. మురికివాడల పునరుద్ధరణకు ఇదే అవరోధంగా మారిందని చెప్పారు. మురికివాడల పునరుద్ధరణ కింద ఇప్పటికే దేశంలో ఇప్పటికే 210 క్లస్టర్లను గుర్తించామని తెలిపారు.

## భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల తేదీల వివరాలు ఇవే!

ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల వివరాలు:

డిసెంబర్ 23, 2022 నుంచి జనవరి 12, 2023 వరకు భద్రాద్రి దేవస్థానంలో శ్రీ వైకుంఠ ఏకాదశి సంయుక్త అధ్యాయం ఉత్సవాలు, విలాసోత్సవాలు, పగల్ పత్త్ రాపత్త్ సేవలు, విశ్వరూప సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి శ్రీరామచంద్రమూర్తి దశ అవతారాలలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

డిసెంబర్ 23న మత్స్యావతారంలో,

24న కూర్మావతారంలో,

25న వరహావతారంలో,

26న నరసింహా వతారంలో,

27న వామనావతారంలో,

28న పరుశురామావతారంలో,

29న శ్రీరామవతారం (నిజరూప అవతారం)లో,

30న శ్రీకృష్ణా వతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

అదేవిధంగా 1 జనవరి 2023న శ్రీతిరుమంగై అళ్వారులు పరమపదోత్సవము,

సాయంత్రం 4 గంటలకు శ్రీస్వామి వారికి గోదావరి నదిలో తెప్పోత్సవం

జనవరి 2, 2023న వైకుంఠ ఏకాదశి మహోత్సవం ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వహించనున్నారు. శ్రీవైకుంఠ ఏకాదశి మహోత్సవమును తెల్లవారుజామున 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిర్వహించి అనంతరం ఉత్తర ద్వార దర్శనం జరుగునని, తిరువీధి సేవ,

రాత్రి 8 గంటలకు రాపత్తు ఉత్సవం ప్రారంభం అవుతుందని తెలియజేశారు.

రాపత్తు సేవలో భాగంగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జనవరి 02న శ్రీరామరక్షా మండపం( భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం).

03న శ్రీహరిదాస మండపం (అంబాసత్రం), 04న శ్రీగోకుల మండపం (శ్రీకృష్ణాలయం), 05న శ్రీరామదాస మండపం (భద్రాచలం రెవెన్యూ కార్యాలయం), 06న గోవింద మండపం (తాతగుడి), 07న పునర్వపు మండపం, 08న శ్రీరామదూత మండపం (శ్రీఅభయాంజ నేయస్వామి వారి ఆలయం), స్వామివారు పర్యటించనున్నారు.

జనవరి 09న శ్రీకల్కి అవతారం, దొంగల దోపు ఉత్సవం, విశ్రాంత మండప సేవ,

10న దమ్మక్క మండపం (పురుషోత్తపట్నం)లలో స్వామివారు రాపత్తు సేవలు నిర్వహించనున్నారు.

ముక్కోటి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 13-12-2022


## చట్టం 2007లో వివాదాస్పదమైన సెక్షన్ 23

సెక్షన్ 23 ప్రకారం, ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, వృద్ధులు వారి బంధువులు లేదా పిల్లల పేరిట, వారి సంరక్షణ బాధ్యత తీసుకొనే నియమముతో, వారికి స్వయార్జిత ఆస్తిని, బదలాయించిన సందర్భంలో , సదరు బంధువులు లేదా పిల్లలు వారి పట్ల నిర్లక్ష్యాన్ని చూపితే, దాన్ని మోసం లేదా బలవంతంగా లాక్కోవడం, వంటి నేరాలు కింద పరిగణించి, ఆస్తులను ట్రిబ్యునల్ ద్వారా తిరిగి స్వాధీనం చేసుకోవచ్చును .

మన అక్ట్ 2007 కు, రాబోవు సవరణలో ఈ సెక్షన్ లో, తల్లిదండ్రులను కూడా, చేర్చబోతున్నారు.

గురునాథ్ కు చెందిన ఒక మహిళ, తన ఆస్తిని ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడికి గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చింది. పిల్లలు చూడకపోవడం వలన అది నమ్మి, మెయింటినెన్స్ ట్రిబ్యునల్, గిఫ్ట్ డీడ్ ను రద్దు చేసింది. దీన్ని పంజాబ్ హర్యానా హై కోర్టు కూడా అంగీకరించింది. సుప్రీంకోర్టులో అప్పీలు చేయగా, గిఫ్ట్ డీడ్లో స్పష్టంగా షరతు పెట్టని కారణంగా, ఆ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, పిల్లలకు ఆస్తి బదలాయించే సమయంలో, తల్లిదండ్రులు తమ వృద్ధాప్యంలో పిల్లలుసాకేలా, షరతు పెట్టాలని సలహా ఇచ్చింది.

ఇక మనం ఈ సెక్షన్ ను గురించి కొంచెం తర్కించు కుందాము.

ఈ చట్టం అమలులోనికి వచ్చినప్పటి నుంచి మాత్రమే ఈ సెక్షన్ చెల్లుతుంది, అనడం వలన అంతకు ముందు జరిగిన, లావాదేవీలకు, ఇది వర్తించటం లేదు.

అందువలన దీనికి ప్రతిఫలము, బాధితులు అయిన పెద్దలకు అందడం లేదు. కావున ఈ సెక్షన్ ను కాల వ్యవధితో సంబంధం లేకుండా ఉండేటట్లు, సవరణ చేయాలని కోరాము. తదుపరి ఈ చట్టానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వపరంగా కానీ, ఎన్జీవోల పరంగా కానీ, ఆశించినంత జరగకపోవడం వలన ఈ షరతులు అందరికీ అవగాహనలో లేకుండా పోయి, ఈ విధంగా నష్టపోతున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? సెక్షన్ 30 మరియు 31 ప్రకారం, కేంద్ర ప్రభుత్వం కూడా, ఈ చట్టాన్ని, అన్ని రాష్ట్రాల్లో, తమ సలహాల మీద, సమానంగా అమలు పరచడంలో, వైఫల్యం చెందినది. చివరగా అన్నిటికీ వృద్ధులు మాత్రమే నష్టపోతున్నారు. ఈ సెక్షన్ లోని షరతులను గూర్చి చర్చిద్దాం.

దీని ప్రకారం షరతులతో కూడిన గిఫ్ట్ డిడ్ ను, ఆ షరతులను, (పిల్లలు ఆ షరతులను పాటించనప్పుడు), ట్రిబ్యునల్ క్యాన్సిల్ చేయవచ్చును. కానీ, ఇండియన్ గిఫ్ట్ డిడ్ ఆక్ట్ 1958, ప్రకారం, షరతులతో కూడిన దాన విక్రయ పత్రం (గిఫ్ట్ డిడ్ ) చెల్లదు.

తదుపరి ఆస్తి బదిలీ అనేది షరతు అయిన, అది ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872 కింద నేరమవుతుంది. అప్పుడు ఈ సెక్షన్ చెల్లుబాటు ప్రశ్నార్థకం. ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ ఆక్ట్ 1882 ప్రకారం, సాధారణంగా, ప్రేమ అభిమానాలు, బదిలీకి కారణంగా చూపించి ఆస్తిని బదిలీ చేస్తున్నారు. ఈ ప్రేమ ఆదరాభిమానాలు ఒక వైపే కాదని, పెద్దల నుండి పిల్లలకు, పిల్లల నుండి పెద్దలకు, ఉండాలని, అట్లు లేనప్పుడు, సెక్షన్ 23ను పిల్లలు ఉల్లంఘించినట్లేనని, శ్రీమతి రాధామణి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో, కేరళ హైకోర్టు, తీర్మానించింది.

## సామూహికంగా సహస్రగళ గీతాపారాయణం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతా ప్రచార సమితి స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్కే బీచ్ పాండురంగాపురం శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ గీతా ప్రచార సమితి వారి సాధ్యంలో భక్తులచే సామూహికంగా సహస్ర గళ గీతా పారాయణం జరిగింది కార్యక్రమాన్ని అచార్య వేదుల సుబ్రమణ్య శాస్త్రి , దేవస్థానం చైర్మన్ మట్టపల్లి హనుమంతరావులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు తదుపరి అచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ భగవద్గీతతోనే ఆత్మస్థైర్యం మానసిక శాంతి కలుగుతుందన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి సుఖబ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సంపూర్ణానందగిరి స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్ముడు ప్రసాదించిన భగవద్గీత విశ్వమంతటికీ ఆదర్శనీయమైన గ్రంథంగా ప్రఖ్యాతిని పొందటం గొప్ప విశేషమని అన్నారు వీరితోపాటు శ్రీ రామకృష్ణ మిషన్ స్వామీజీ స్వసమవేద్యానంద పాల్గొని సర్వ జనావళికి మార్గదర్శకంగా నిలిచినటువంటి భగవద్గీత యొక్క విశిష్టతను భక్తులకు తెలిపారు శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ సభ్యులు సంపూర్ణ భగవద్గీత సామూహిక పారాయణలో పాల్గొన్న భక్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వై కృష్ణమూర్తి , అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు , ఉపాధ్యక్షులు పి జగన్ మోహన్ రావు , ప్రధాన కార్యదర్శి ఎం వనజాదేవి , జనరల్ సెక్రెటరీ జివిఆర్ ప్రసాద్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కోశాధికారి కె ఈశ్వరుడు మహిళా సభ్యులు జీ లక్ష్మీకాంతం అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు శ్రీ గీతా మాత వేషధారణలో కే జగదీశ్వరి భక్తులను ఆకట్టుకుంది పై కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదము అన్న ప్రసాదము వితరణ చేయడం జరిగింది.

## ఘనంగా అనకాపల్లి శిష్ట కరణ సంఘ వనభోజన కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శిష్టకరణ సంఘ సభ్యుల వనభోజనం కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. సంఘ సభ్యులు ఆధ్వర్యంలో కశింకోట జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ప్రమీలా తోట లో వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జోరున కురుస్తున్న వాన ను కూడా లెక్క చేయకుండా పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా ఈ వనభోజన కార్యక్రమనికి హాజరై ఉల్లాసముగా ఉత్సాహముగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమములు మరియు ఆటల పోటీలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ సంవత్సరం ఉగాది కి రాష్ట్ర ప్రభుత్వముచే ఉత్తమ పోలీస్ సేవా పతాక అవార్డు గ్రహిత శేఖరమంత్రి శేషగిరి రావు , (ఏ ఎస్ ఐ అఫ్ పోలీస్) మాలతి దంపతులకు అనకాపల్లి శిష్ట కరణ సమితి ఆధ్వర్యంలో ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, సన్మాన గ్రహీత అయినటువంటి శేఖర్ మంత్రి శేషగిరిరావు మాట్లాడుతూ అన్ని శాఖల్లో పోలీస్ శాఖ చాలా కీలకమైనదని ప్రతి నిమిషము అనేక సంఘటనలతో సతమతమవుతూ ఉద్యోగాన్ని నెరవేర్చాలని అందులో భాగంగా నా సేవలను గుర్తించి ఈ అవార్డు రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలియపరిచారు. అలాగే నేడు సంఘ సభ్యులు చేసిన సన్మానానికి మా దంపతుల తరపున కృతజ్ఞతలు తెలియపరుస్తున్నట్లు తెలియపరిచారు.అనంతరం వివిధ రకములైన ఆటలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శిష్ట కరణం సంఘ అధ్యక్షులు ఎస్ వి ఎన్. పట్నాయిక్ (బుజ్జి), కార్యదర్శి జక్కుల గోపినాథ పట్నాయక్, కార్యవర్గ సభ్యులు మంత్రి మాధవరావు, బాసురి ఉమా మహేశ్వర రావు, మానాపురం భాస్కర రావు, బి. ఎస్. బెనర్జీ, యస్. మన్మథ రావు, పోలాకి సునీత , బాసురి అనిత , ఇతర కార్య వర్గ సభ్యులు పాల్గొని ఈ సందర్భముగా వనభోజన కార్యక్రమం దిగ్విజయం చేపట్టారు.

## కాపు వర్గానికి అన్యాయం చేసిన ఎమ్మెల్యే అదీప్



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డిఅదీప్ రాజ్ కాపు సామాజిక వర్గానికి అన్యాయం చేశారని అన్నారు గడిచిన సాధారణ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగముగా ఈ బొనంగి పంచాయతీ గ్రామాలకు విచ్చేసి. గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి రాంకీ ఫార్మాసిటీ మరియు ఎన్టీపీసీ లోను ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. తదుపరి ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గరనుంచి మా గ్రామంలో ఉన్న యువకులకు ఉపాధి కల్పించమని పదేపదే మొరపెట్టుకున్న ఈరోజు వరకు ఏ ఒక్కరికి ఉపాధి కల్పించలేదని నేను మండల పార్టీ అధ్యక్షపదవి బాధ్యతలు స్వీకరించి సంవత్సర కాలం గడుస్తున్న నేను పార్టీ అధ్యక్ష హోదాలో ఎన్నో సమస్యల పైన వినత పత్రాలను ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన తానం రాజకీయ నాయకుడు పరవాడ మండలానికి షాడోఎమ్మెల్యేగా నియమించారు.

ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఇద్దరూ కలిసి పార్టీ కార్యకర్తలకు మరియు కాపు సామాజిక వర్గానికి చేస్తున్న అన్యాయం విధానాలపై గత నెల రోజుల లో రామ్ కి ఫైర్ స్టేషన్ లో కొత్తగా ఫైర్ ఇంజన్ లారీ రావడం వలన సుమారు 16 మంది కి ఉద్యోగాలు నియమించుటకు ఒక్కొక్క వ్యక్తి దగ్గర రెండు లక్షల రూపాయలు చోడవరం నియోజకవర్గానికి చెందిన మరియు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు దగ్గర డబ్బులు తీసుకొని నియమించడం జరిగింది. ఫార్మాసిటీ భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి లేకుండా పోవడం వల్ల నేను తీవ్రంగా మనస్థాపం చెంది నా పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## మాండూస్ తుఫాన్‌కు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాండూస్ తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పంట పరిహారం చెల్లించాలని, రైతుల అప్పులను ప్రభుత్వం మాఫీ చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

గత మూడ్రోజులుగా జిల్లాలో కురిసిన వర్షాలకు 12 మండలాల పరిధిలో 74 గ్రామాల్లో సుమారు 947 ఎకరాల కోసిన వరిచేను నీట మునిగినట్లు వ్యవసాయ శాఖ అంచన వేసింది. ప్రాథమిక అంచనాకు మించి పంట నష్టం ఎక్కువగా వుంటుంది. క్షేత్రస్థాయిలో నీట మునిగిన పంటను గుర్తించి, పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి. వర్షాలకు పంట దెబ్బతినడం వల్ల పెట్టుబడులకు కూడా పంటరాక, రైతు అప్పుల పాలవుతారు. ఎస్.రాయవరం మండలం తిమ్మాపురంలో తుమ్మి శంకరరావు అనే కౌలు రైతు సుమారు 80వేలు పెట్టుబడి పెట్టి 2 ఎకరాల్లో వరిపంట వేశారు. ఆ వరిపంటను కోసి కుప్పలు వేసేలోగా మాండూస్ తుఫాన్ రావడంతో ఆ పంట అంతా తడిచిముద్దవ్వడంతో ఆ రైతు కనీటిపరమౌతున్నాడు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక అంశాలు చూడకుండా విధిగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుచేసి ప్రకటిత మద్ధత ధరను ప్రభుత్వం చెల్లించాలి. ఏ దశలో ధాన్యం పంట దిబ్బతిన్నా రైతులకు ఎకరా వరికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని, వాస్తవ కౌలు రైతులను గుర్తించి పంట నష్ట పరిహారం వారికి కూడా చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

ఏ విపత్తు వచ్చినా ముందుగా నష్టపోయేది రైతే. ఈ తుఫాన్ వల్ల పంట నష్ట తీవ్రతను పరిగణనలోకి తీసుకోకుండా పంట నీటమునడం, తడిచిపోవడాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. పంటకు నష్టం జరిగి ఈ-క్రాప్‌లో నమోదుకాని రైతులకు కూడా పరిహారం అందించాలి. ప్రకృతి విపత్తుల సమయంలో సాంకేతిక అంశాల జోలికిపోకుండా, మానవతా దృక్పథంతో రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

## వాలంటీర్ వ్యవస్థపైతప్పుడు కథనాలు తగదు డిప్యూటీ సీఎం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు మాట్లాడుతూ పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్న వాలంటీర్ వ్యవస్థ పై తప్పుడు రాతలు భవ్యం కాదని, ప్రతి నెల ఒకటో తారీఖు వృద్ధులకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వచంద సేవ చేస్తున్న వారిపై కొన్ని పత్రికలు పనిగట్టుకుని రాతలు అమానుషమని వాలంటీర్ వ్యవస్థపై పొరుగు రాష్ట్రాలు ప్రశంసలు కురిపిస్తున్నాయని ఆయన అన్నారు.

తెదేపా పార్టీ నాయకుల ఇళ్ళ కు సైతం వాలంటీర్ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వెతికి వెతికి చేస్తున్న సీఎం జగన్ పరిపాలనలో వాలంటీర్ వ్యవస్థ జవాబుదారీతనం తెచ్చిందని, త్వరలోనే కొన్ని పత్రికల తప్పుడు రాతలకు , తేదేపా జిత్తులమారిన చంద్రబాబు మోసాలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

తెదేపా ప్రభుత్వం వ్యవస్థను అవినీతి మయాం చేయడమే కాకుండా చంద్రబాబు విధి విధానాల ద్వారా గ్రామీణ వ్యవస్థ అభివృద్ధి గాడి తప్పిలే చేశారని, వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమూల మార్పులు దిశగా గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలు విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ వంటి వాటిని ఎర్పాటు చేశామని, గడప గడపకు వెళ్ళి ప్రజలకు సేవ చేసిన ఆనవాళ్లు తెదేపా హయాం లో ఎన్నడూ చూడలేదని తెదేపా పాలనలో పథకాలను అమ్ము కున్నారు, వైసీపీ ప్రభుత్వం లో వాలంటీర్ల ద్వారా పార్టీలకత తంగా పథకాలు అందిస్తున్నామని అయన తెలిపారు.

## 17 నుంచి జిల్లాలో జాతీయ వినియోగదారుల వారోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈనెల 17 నుంచి 24 వరకు జిల్లాలో వినియోగదారుల వారోత్సవాలు జరగనున్నాయని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ చెప్పారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆదివారం జరిగిన జిల్లాలోని వినియోగదారుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది 'వినియోగదారుల కమిషన్లలో కేసులను సమర్ధవంతంగా పరిష్కరించడం' అంశాన్ని ప్రచార నినాదంగా ప్రకటించిందన్నారు. జిల్లాలోని వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కొత్త వినియోగదారుల రక్షణ చట్టం%--%2019, ఆన్‌లైన్ వినియోగదారుల సమస్యలు%--%పరిష్కార మార్గాలు, వ్యాపారుల తప్పుడు, మభ్యపెట్టు ప్రకటలు, డిస్కౌంట్లు, వినియోగదారుల కమిషన్ల ప్రాధాన్యత మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారోత్సవాల్లో భాగంగా 'వినియోగదారుల కమిషన్లలో కేసులను సమర్ధవంతంగా పరిష్కరించడం' అంశంపై హైస్కూళ్లు, కళాశాలలల్లో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి వ్యాసరచన, డిబేట్ పోటీలు ప్రభుత్వ పర్యవేక్షణలో జరగనున్నాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సుల్లో ప్రభుత్వ ఆదేశాలు (సీసీఎఫ్. ఆర్ఇఎఫ్.నెం. సిఎ11/ఇ-185222/ ఎన్‌సీడీ/ 2022 తేది : 9-12-2022) మేరకు తూనికలు-కొలతలు, పౌరసరఫరాలు, ఆహార, విద్య, వైద్య, ఆరోగ్య, వాణిజ్య పన్నులు, రోడ్డు రవాణా శాఖలు, మొదలగు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో కన్సూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, ఆదర్శ వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షుడు బి.త్రినాధరాజు, బి.జగ్గఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల జయంతి సందర్భంగా జిల్లా స్థాయి సినిమా పాటల పోటీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అమర గాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న ఘంటసాల శత జయంతి వేడుకలను స్థానిక ఆర్.టి.సి.కాంప్లెక్ష్ వద్ద గల శ్రీ వివేకా నంద ఫంక్షన్ హాల్లోజిల్లా స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు. వ్యాచరచన, చిత్రలేఖనము పోటీలు నిర్వహిస్తున్నామని సిద్ధార్థ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్ల నాగభూష ణము తెలిపారు. సోమవారం స్థానిక ఎర్ర వారి వీధిలో ఉన్న సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగభూషణం తెలిపారు.జిల్లాస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలలో అన్ని వయస్సుల వారు పాల్గొన వచ్చును.జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు ( చదువు..దాని ప్రాముఖ్యత) అన్న అంశంపై అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కాలేజీలలో చదువుతున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన వచ్చును.జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు ( పర్యా వరణ పరిరక్షణ ) అన్న అంశముపై అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ స్కూల్స్ లలో చదువుతున్న 6 నుండి 10 వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన వచ్చును అని తెలియ చేసారు.

ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. వివరాల కోసం9493256300. సెల్ఫోన్లో సంప్రదించవలసిందిగా కోరారు కార్యక్రమంలో సంస్థ కార్యదర్శిఉజ్జి సత్యనారాయణ.. ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా,సహాయ కార్యదర్శి అల్లాడ శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని ప్రారంభము చేసిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య పరిరక్షణ కేంద్రం - ఆజాదీ కా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతీ నెల 14వ తేదీన నిర్వహించ బోయే ప్రజా ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని సోమవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయగా , ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా వైద్యాధికారులు, వైద్యులు, రోగులు సమక్షంలో ఘనంగా ప్రారంభం చేయడం జరిగినది. మేళాలో ఎమ్మెల్యే సామాన్య ప్రజలతో పాటుగా తానూ వైద్యులచే రక్త పోటు,మధుమేహం పరీక్షలు చేయించుకోవడం జరిగినది. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలకు అవసరం అయిన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, డిఏం & హెచ్ఓ ఇంచార్జీ, డిసిహెచ్ఎస్, ఆసుపత్రి సూపరింటెంట్, వైద్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆరోగ్య సిబ్బంది, రోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## స్పందనకు 96 దరఖాస్తులు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంయుక్త కలెక్టరు ఓ. ఆనంద్ జిల్లా అధికారులను అదేశించారు. స్పందనలో వచ్చిన అర్జీలపై చర్యలు గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి, అర్జీదారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో 96 అర్జీలు అందాయి. విభిన్న ప్రతిభావంతులకు కలెక్టరు కార్యాలయం సెల్లారులో గల సమావేశమందిరంలో ప్రత్యేక స్పందనకార్యక్రమం నిర్వహించగా జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు వారి నుండి అర్జీలను స్వీకరించారు.

మక్కువ మండలం మూకవలస గ్రామం సాగు చేస్తున్న ప్రభుత్వ బంజరు భూములకు సర్వే చేసి డి పట్టాలు మంజూరు చేయాలని బి.ప్రసాద్ మరియు గ్రామస్తులు దరఖాస్తు అందచేసుకొన్నారు.

మక్కువ మండలం రేగుమానివలస గ్రామంనకు చెందిన పి.అప్పి తాను పాయకపాడు రెవెన్యూ పరిధిలో ఏడు ఎకరాలు భూమిని సాగు చేస్తున్నామని, ఆ భూమికి సర్వే జరిపించి డి పట్టా ఇప్పించాలని అర్జీ అందజేశారు.



కొమరాడ మండలం విక్రంపురం గ్రామంలో సర్వేనెంబర్ 233/3లోగల నా భూమిని వేరేవాళ్లు అక్రమంగా స్వాధీనం చేసుకుని సాగు చేస్తున్నారని వారి పైన చర్యలు తీసుకోవాలని కె.శంకర్ వినతి పత్రం అందజేశారు.

బలిజిపేట మండలం తుమరాడ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ కు నాడు - నేడు రెండవ విడత నిధులు మంజూరు చేయాలని కే. శ్రీనివాసరావు కోరారు.

ఏ ఏరియాలో లభించిన దాన్యమును ఆ ఏరియా మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని, గోనెల సంచుల కొరత మరియు నాణ్యమైన గోనులు సప్లై చేయాలని కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ పి.వెంకట నాయుడు యితరులు అర్జీ అందజేశారు.

సాలూరు మండలం సాలూరు గ్రామంలో రైతు బజారును వినియోగంలోనికి తీసుకురావాలని జె.సీతారాం కోరారు.

సాలూరు మండలం కూరుకుట్టి గిరిజన బాలికల పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న కృష్ణరావు పై చర్యలు తీసుకోవాలని పార్వతిపురం పట్టణానికి చెందిన పి.రజనీకాంత్ దరఖాస్తు అందజేశారు.

సీతంపేట మండలం కడగండి గ్రామంలో జల జీవన్ మిషన్ లో భాగంగా మంజూరైన త్రాగునీటి సౌకర్యం కార్యక్రమాలన్నీ వేగవంతం చేయాలని, మురుగునీటి కాలువలు మంజూరు చేయాలని, గ్రామంలో పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని కడగండి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు పి.సుబ్బారావు వినతి పత్రం అందజేశారు.

కురుపాం మండలం తిత్తిలి పంచాయతీ సంధిగూడ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఎం .గౌరి మరియు గ్రామస్తులు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ సెల్యూట్ కామ్రేడ్ రెడ్డి శ్రీరామమూర్తి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శ్రీరామ మూర్తి మీరు భౌతికంగా లేకపోయినా మీరు ఉన్నారనే భావనతో మొట్ట మొదటిసారిగా పార్వతీపురం మన్యం జిల్లా సిఐటియు పదవ జిల్లా మహా సభ లు జరుగుతున్నవి. నిరసనలు, సభ లు,సమావేశములు, ప్రజాతంత్ర ఉద్యమాలలో మీరే మాకు స్ఫూర్తి.ప్రతి ఉద్యమంలో మీరు జ్ఞాపకం వస్తున్నారు.చాలా బాధగా ఉందని పట్టణ సి పి యం లీడర్ పాకల సన్యాసి రావు అన్నారు. సోమవారం సిపిఐ ఐ కార్యాలయంలో మిమ్ములను స్మరించుకుంటూ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయిన మీరు చూపిన బాటలో నడుచుటకు ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలు,ఉద్యోగులు, అధికారులు,విలేఖరులు, వామపక్షపార్టీలు, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మీ గురించే తలుస్తూ మీ కృషిని అభివర్ణిస్తున్నారు.ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేసిన ఓ నిజమైన ప్రజా నాయకుడా మీకు సిఐటియు మహాసభల సందర్భంగా! జోహార్లు అర్పిస్తున్నాను.

## జాతీయస్థాయి జూడో పోటీలకు మనీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కాకినాడ పట్టణంలో రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో చోడవరం గ్రామానికి చెందిన గుమ్మాలమనీష్ కు మైనస్ 66 వెయిట్ లో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈనెల 14 నుంచి రాంచీ పట్టణములో జరగబోవు జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక అవడంతో అనకాపల్లి జిల్లా నుంచి మనీష్ పోటీలో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అనుబంధ సంస్థ, అనకాపల్లి జిల్లా జూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొణతాల కృష్ణ,గోల్డ్ మెడ సాధించిన మనీష్ అభినందించారు.

## అభిమానుల మధ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన హీరో వెంకటేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ చలనచిత్ర కథానాయకుడు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ని తన అభిమాన కథానాయకుడు విక్టరీ వెంకటేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రాయలసీమ,ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర ప్రకాశం ,నుండి వెంకటేష్ అభిమానులు పాల్గొని ముందస్తుగా అభిమాన హీరోకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ లో అన్ని ఏరియాల్లో అభిమానులకి ఈ క్యాలెండర్స్ పంపడం జరుగుతుందని సంస్థ కార్యనిర్వాహకులు పి.చందు తెలియజేసారు.

## ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తున్న వైసిపి ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చి డి ఎ లు పెండింగ్ లేకుండా చేసి సిపిఎస్ రద్దు వారం రోజుల్లోనే పరిష్కరించి ఉద్యోగులతో ఫ్రెండ్లీగా మంచి ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పిన జగన్ రెడ్డి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. సుమారు నాలుగు సంవత్సరాలు కావస్తున్న ప్రతి నెల జీతాలు ఏ తేదీన వస్తాయో తెలియలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని సకాలంలో జీతాలు రాకపోవడంతో ఈఎంఐలు నిత్యవసర వస్తువులు పాలు గ్యాస్ కాయ కూరలకు చెల్లించవలసిన బకాయిలకు చాలా తీవ్ర ఇబ్బందుల పడుతున్న ఈ ముఖ్యమంత్రి కి ఓట్ల రాజకీయమే తప్ప ప్రభుత్వ అధినేతగా బాధ్యతాయుత్వం గా పనిచేయాలని దాస్యే లేదని జగన్ రెడ్డి బుద్ధి మారడం లేదని నాగ జగదీష్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం ఘనీయంగా పెరుగుచున్న అప్పులు విషయంలో భారతదేశంలో ఏ రాష్ట్రం ఇంత దిగజారి అప్పులు చేయలేదని నెలకు సుమారు 12 వేల కోట్ల రాష్ట్రానికి ఆదాయం వస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవీ విరమణ చేసిన వారికి చుక్కలు చూపిస్తున్నారని ఈ ఆదాయం అంతా జగన్ రెడ్డి సిండికేట్ కి చేరుతుందని ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్న ఎందుకు ఆర్థిక మాంధ్యం ? అని నాగ జగదీష్ ప్రశ్నించారు. రాష్ట్రీయప్తంగా ఉద్యోగులకు 1000 కోట్ల మేరకు వేతనాలు, 800 కోట్ల పింఛనీదారులకు, 200 కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఔట్సోర్సింగ్, ఉద్యోగులకు వేతనాలు చెల్లించవలసి ఉందని ఉద్యోగులు ఒక నెల రెండు మూడు నెలలు ఓపికతో భరిస్తున్నామని ఇది ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం కాలం గడిచిపోయిన వారు దాచుకున్న పిఎఫ్ సొమ్ము తదితర ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదని ఏళ్లు గడుస్తున్నా మాజీ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని సుమారు వీరికి చెల్లించవలసిన 22 వేల కోట్లు ప్రభుత్వం దారి మళ్ళించిందని ఉద్యోగుల ఆందోళన చేసిన దానిపై తొమ్మిది మాసాల నుండి డి ఏ బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ జీవోల కాలపరిమితి గడువు ముగిసిపోయిన ఆర్థిక మంత్రి విద్యాశాఖ మంత్రి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. 1998లో సెలెక్ట్ అయిన అర్హులైన ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి హామీ ఇచ్చి ఫైల్ పై సంతకం చేసి ఆరు మాసాల గడుస్తున్న వారికి పోస్టింగులు ఇవ్వకపోవడం జగన్ రెడ్డి నియంతృత పాలనకు నిదర్శనమని నాగ జగదీష్ సీఎంపై మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు సక్రమంగా ఇవ్వలేరా...?



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలో ప్రజలకు తాగునీరు సక్రమంగా ఇవ్వలేరా...? అని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు. సోమవారం ఆ పార్టీ జిల్లా నాయకులు రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, సిరిపురం గౌరీ శంకర్ తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడినప్పటి నుండి మున్సిపల్ కొళాయిల్లో తాగునీటి సరఫరా అధ్వానంగా మారిందన్నారు. ప్రస్తుతం నాలుగైదు రోజులకు ఒకసారి కొళాయినీరు సరఫరా చేస్తున్నారన్నారు. వర్షాకాలంలో బురద నీరు సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్న అధికారులు ఇప్పుడు పూర్తిగా నీటి సరఫరా అరకొరగా చేసి ప్రజలను అవస్థలు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడును పిలిచి నీటి సరఫరా పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరణ ఇచ్చే సమయంలో జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ నాగావళి నదిలో పుష్కలంగా నీరు ఉందని, తోడెందుకు మోటార్లు ఉన్నాయని, నిల్వ చేసేందుకు రిజర్వాయర్లు ఉన్నాయని సరిపడా ఎందుకు నీరు ఇవ్వటం లేదన్నారు. గతంలో నీరిచ్చిన అధికారులకు మీకు తేడా ఏంటి అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ఉన్న కుళాయినీటి సరఫరాలో సమయపాలన లేదన్నారు. ఎప్పుడిస్తారో... ఇవ్వరో ఎవరికి ఎరుక ఉండదన్నారు. పేదలు, రోజు కూలీలు ఎప్పుడు కుళాయి వస్తుందో తెలియక వాటికోసం పడి కాపులు కాసి పనులు మానుకునే పరిస్థితి ఉందన్నారు. ఇచ్చింది కూడా కొద్దిసేపు ఇచ్చి కట్టేస్తున్నారన్నారు. పన్నులు వసూలు చేయడంలో చూపించే శ్రద్ధ నీటి సరఫరా లో ఎందుకు చూపించడం లేదన్నారు. కనీస అవసరమైన నీటిని ఇవ్వలేని పక్షంలో ప్రజలకు ఏం న్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ చట్టం ప్రకారం రోజుకి ఒక మనిషికి ఎన్ని లీటర్ల నీరు ఇవ్వాలి, ఇన్ని లీటర్ల నీరుస్తున్నారో ప్రజలకు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సక్రమంగా తాగునీరందివ్వాలని కోరారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ నీటి సరఫరాపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## గ్రామంలో గల ప్రతీ వ్యక్తీ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా చేయడమే పంచాయితీ అభివృద్ధి ప్రణాళికా లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రణాళికా తయారీపై పార్వతీపురం మండల స్థాయి శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పంచాయతీ ప్రజా ప్రతినిదులు, అధికారులకు పలు కీలక సూచనలు చేసిన చేశారు. పార్వతీపురం రూరల్: మండల పరిధిలోని గల 30 పంచాయతీలు, 20 సచివాలయంల పరిధిలో గల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, సర్పంచ్లు 29 శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి మండల అభివృద్ధి అధికారి, ఎంపీపీ ల సమక్షంలో డిఎల్డిఓ అధ్యక్షతన జరిగిన ప్రణాళికా తయారీపై పార్వతీపురం మండల స్థాయి శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులను, అధికారులను ఉద్దేశించి శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏ ఒక్కరైనా ముందుగా చెప్పాలని కోరడం జరిగినది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతీ ఒక్కరూ తెలుసుకుని తీరాలి అప్పుడే ఈ కార్యక్రమం ప్రధాన ఆశయం నెరవేరుతుంది అని ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్క వ్యక్తి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. అభివృద్ధి అంటే కాలువలు, రోడ్లు, మంచి నీటి సదుపాయం వంటివే కాదు అని గ్రామంలో గల ప్రతీ ఒక్క కుటుంభం, ప్రతీ ఒక్క వ్యక్తి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఆయా కుటుంబాలు, కులాలు, వృత్తులు వారీగా చూసుకుని వారి అభివృద్ధికి అవసరం అయిన అంశాలపై అవగాహన కలిగి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాగలిగె స్థితిలో ఉన్నప్పుడే ప్రణాళిక లక్ష్యం నెరవేరుతుంది అని తద్వారా గ్రామాభివృద్ధి సాధ్య పడుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ప్రధాని నెహ్రూ చెప్పినట్లు అభివృద్ధి అంటే గ్రామంలో ప్రతీ ఒక్క వ్యక్తి అభివృద్ధి చెందాలన్నారు, అలానే డా, బి అర్ అంబేద్కర్ చెప్పినట్లు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు లేక ఇంకేవో కాదు అని గ్రామంలో గల ప్రతీ వ్యక్తీ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ గ్రామం కానీ, ప్రాంతం కానీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినట్లు అవుతుంది అని చెప్పడం జరిగినది అని కాబట్టి ఆ మహాను భావులు చెప్పిన మాటలు మన మంతా అక్షరాలా పాటించి నేటి మన ప్రభుత్వంలో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపేం దుకు గ్రామాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ప్రణాళికలు తయారు చేయాలని ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, డిఎల్డిఓ టి చంద్రమ్మ , ఎంపిడిఓ షేక్ అకీబ్ జావిద్, పంచాయతీ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, 29 ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కురుకూటి ప్రధానోపాధ్యాయులు కృష్ణా రావును, అరెస్ట్, సస్పెండ్ చేయాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మైనర్ గిరిజన బాలికలపై వివిధ రూపాల్లో వేదింపులు లకు గురిచేసిన సాలూరు మండలం కురుకూటి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా రావును. చట్ట ప్రకారం అరెస్ట్ చేయాలని, శాఖా పరంగా సస్పెండ్ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన నిరుద్యోగ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్, ఆరిక ప్రభాకర్ లు ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ ను కోరారు. ఈమేరకు కలెక్టర్ కార్యాలయం లో జరిగిన స్పందన కార్యక్రమంలో పీఓను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఉదంతం వెలుగుచూసిమూడు నెలలు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ రేపే కృష్ణా రావును సస్పెండ్ చేస్తామని తెలిపారు.

## పత్తి పంటకు మద్దతు ధర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తమ పంటను అమ్ముకోవాలని మార్కెటింగు శాఖ సహాయ సంచాలకులు అశోక్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం వారు ప్రకటించిన ప్రకారం ప్రత్తి క్వింటాళ్లకు, పొడుగుపింజ రూ. 6380/- పొట్టి పింజ రూ.6080/- నకు మద్దతు ధర లభిస్తుందని, ప్రత్తి యొక్క నాణ్యతాప్రమాణాలు ప్రకారం తేమ 8% రూ.6380/-, తేమ 9% రూ.6316/-, తేమ 10% రూ.6252.40/-, తేమ 11% రూ.6188.60/-, తేమ 12% రూ.6124.80/- గా ఉన్నదని తెలిపారు. కావున ప్రత్తి రైతులు అందరూ పై నాణ్యతాప్రమాణాలను లోబడి ప్రత్తి ని తయారు చేసికొని మద్దతు ధరకు అమ్ముకోవలసినదిగా సూచించారు. మద్దతు ధర కన్నా తక్కువగా స్థానిక మార్కెట్ అమ్మవలసి వచ్చినచో సాలూరు మార్కెట్ యార్డ్ నందు సిసిఐ వారి ద్వారా మద్దతు ధరకు అమ్మకము చేసుకోవచ్చునని తెలిపారు. రైతులు సహాయ కొరకు చరవాణి నెంబర్ 9182361390 నందు సంప్రదించవలసినదిగా తెలియజేసారు.

# చట్టసభల్లో 15 శాతం మహిళా సభ్యుల సంఖ్య



**న్యూఢిల్లీ:** ఆకాశంలో సగం.. అన్నింటిలో సగమంటూ మహిళా సాధికారిత గురించి సందర్భం వచ్చిన ప్రతిసారి అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఊకదంపుడు ప్రసంగాలిస్తుంటారు. అయితే ఆచరణకొచ్చేసరికి మాత్రం వీరి మాటలు నీటి మూటలేనని స్పష్టమవుతోంది. ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలు ఎంత మంది సభ్యులుగా ఉన్నారో వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు దిమ్మతిరిగే వాస్తవాలను వెల్లడిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం... పార్లమెంట్ రాష్ట్రాల శాసనసభల్లో మహిళా సభ్యుల సంఖ్య 15 శాతం లోపే ఉండటం అందరినీ విస్మయ పరుస్తోంది.ఇక తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ శాసనసభల విషయానికొస్తే మహిళా ఎమ్మెల్యేల సంఖ్య మొత్తం స్థానాల్లో 10 శాతం లోపే ఉండటం గమనార్హం. తెలంగాణ ఆంధ్రప్రదేశ్తోపాటు అసోం గోవా గుజరాత్ హిమాచల్ ప్రదేశ్ కేరళ కర్ణాటక మధ్యప్రదేశ్ మహారాష్ట్ర మణిపూర్ ఒడిశా సిక్కిం తమిళనాడు సహా 19 రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళా ఎమ్మెల్యేల వాటా పది శాతం లోపే ఉంది.ఇక ఛత్తీస్గఢ్ (14.44) ఝార?ండ్(12.35) పశ్చిమ బెంగాల్ (13.70) పంజాబ్(11.11) రాజస్థాన్(12) ఉత్తరాఖండ్(11.43) ఉత్తరప్రదేశ్(11.66) బిహార్(10.70) శాసనసభల్లో మాత్రం మహిళా సభ్యుల సంఖ్య పది శాతం కంటే అధికంగా ఉండటం విశేషం.అసెంబ్లీల్లో మహిళా ఎమ్మెల్యేల జాతీయ సగటు ఎనిమిది శాతం మాత్రమే ఉండటం గమనార్హం.ఇక పార్లమెంటులో లోక్సభ రాజ్యసభల విషయానికొస్తే మహిళా సభ్యులు సంఖ్య వరుసగా 14.94 శాతం 14.05 శాతం మాత్రమే ఉంది.చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేఖ్ బెనర్జీ లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తాజాగా ఈ గణాంకాలను వివరించారు.కాగా ఇటీవల జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 8.2 శాతం మంది మహిళలు శాసనసభకు ఎన్నిక కాగా హిమాచల్ ప్రదేశ్ లో మాత్రం ఒకే ఒక్క మహిళ ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

# ఏపీలో బీఆర్ఎస్ ఎంట్రీ ఇస్తే ఎవరికి దెబ్బ

**అమరావతి:** ఇంకా ఏపీలో అడుగు పెట్టని బీఆర్ఎస్ విషయంలో ఎవరికి వారు లెక్కలేసుకుంటున్నారు. రాజకీయ లాభాలను కూడా సరి చూసుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ ఏపీలో ఎంట్రీ ఇస్తే ఎవరికి దెబ్బ పడుతుంది అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది. వీటికి జవాబు వైసీపీ సీనియర్ నేత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి ఇచ్చేశారు.ఏపీలో బీఆర్ఎస్ పోటీ చేయడం మంచిది అని ఆయన అనడం ఈ సందర్భంగా గమనార్హం. అదే టైం లో ఏపీలో బీయారెస్ తరపున మద్దతుని కేసీయార్ కోరితే అపుడు తమ పార్టీ ఆలోచన చేస్తుంది అని సజ్జల చెప్పడం కూడా ఆసక్తిని గొలిపే విషయం. ఎందుకంటే బీయారెస్ ఏపీలో ఎంట్రీ ఇవ్వడం అంటూ జరిగితే దాని వల్ల వైసీపీకే మేలు అని ఒక వైపు చర్చ సాగుతూండగా దానికి ఊతమిచ్చేలా సజ్జల చేసిన ఈ కామెంట్స్ మరింతగా కొత్త చర్చకు ఆస్కారాన్ని ఇస్తున్నాయి.పైగా కేసీయార్ మద్దతు అడితే జగన్ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు అని సజ్జల చెబుతున్నారు తప్ప కాదు కుదరదు అని ఎక్కడా ఖండించకపోవడం విశేషం. పైగా ఏపీలో చూస్తే ఏ ఒక్క విపక్షంతో వైసీపీకి పొడ గిట్టే సీన్ లేదు. కానీ కేసీయార్ బీయారెస్ తో అలా కాదు కేసీయార్ జగన్ ల మధ్య ఉనన్ తెర వెనక దోస్తీ అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అంటారు. అయినా బీయారెస్ తో ఏపీలో వైసీపీ పొత్తు పెట్టుకుంటే అది రాజకీయంగా ఎవరికి ఎంత లాభం అన్నది కూడా చూడాల్సి ఉంటుంది అని అంటున్నారు.ఇక మరికొన్ని విషయాల్లో కూడా సజ్జల క్లారిటీ ఇచ్చారు. కర్నాటకలో తమ పార్టీ పోటీ చేస్తుందని ఈ మేరకు అక్కడ సీనియర్ నేత గాలి జనార్ధనరెడ్డితో చర్చలు కూడా పూర్తి అయ్యాయని అన్న దాని మీద ఆయన మాట్లాడారు. వైసీపీ పూర్తిగా ఏపీకే అంకితం అయిన పార్టీ అని ఆయన అన్నారు. ఏపీలో సంక్షేమం అభివృద్ధి తమకు కావాలని ఆయన చెపుకొచ్చారు. పొరుగు రాష్ట్రాల్లో పోటే అంటే ముందుగా తెలంగాణాలోనే పోటీ చేయవచ్చు కదా. అలాగే తమిళనాడులో కూడా పోటీకి దిగవచ్చు కదా అని ఆయన కొత్త పాయింట్ తీశారు.ఎవరో భుజాలు ఎక్కి వారితో పొత్తు పెట్టుకుని వారి మద్దతుతో పోటీ చేయడం కొన్ని సీట్లు తెచ్చుకోవడం అనంది వైసీపీకి ఇష్టం లేని వ్యవహారం అని సజ్జల అంటున్నారు. ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చే ఆలోచన ఏదీ తమకు లేదని సజ్జల చెబుతున్నారు. అంటే కేవలం ఏపీ తప్ప మరే చోట వచ్చే ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయదు అని ఆయన చెప్పినట్లు అయింది. ఇక ఇదే సమయంలో ఆయన సమైక్యాంధ్రా గురించి కూడా మళ్లీ కామెంట్స్ చేశారు.ఉమ్మడి ఏపీ అలాగే ఉండాలని సమైక్యాంధ్రాకే ఓటేసిన పార్టీ తమదని ఆయన గుర్తు చేశారు. అదే టైంలో ఏపీ రాష్ట్ర విభజన సరైన పద్ధతిలో జరగలేదు అని సజ్జల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంతకాలం ఇదే మాటను మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చెబుతూ వచ్చారు. ఇపుడు ఇదే మాటను సజ్జల కూడా అంటున్నారు అంటే ఇది ఏమైనా ఎన్నికల వ్యూహంలో భాగమా అన్న చర్చ కూడా వస్తోంది.

# గ్రాసిమ్ ఇండస్ట్రీ వారిచే టీబి రోగులకు న్యూట్రీసన్ కిట్స్ పంపిణీ



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు తూర్పు గోదావరి జిల్లా అదనపు జిల్లా వైద్యాది కారి డాక్టర్ వసుంధర, గ్రాసిమ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, డాక్టర్ డి రాజీవ్ ఆధ్వర్యంలో 23 మంది టీబి రోగులకు పౌష్టికహర కిట్ను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అదనపు వైద్యధికారిణి (జిల్లా లెప్రసీ, ఏయిడ్స్, మరియు టి బి ఆఫీసర్ )డాక్టర్ వసుంధర మాట్లాడుతూ టీబిని త్వరగా గుర్తించి చికిత్స చెయ్యడం ద్వారా అరికట్టవచ్చని తద్వారా ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా రక్షించవచ్చునని, తద్వారా సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. నిక్షయమిత్రలో భాగంగా ఎంతో మంది నిరుద్యోగులకు అండగా ఉంటూ చుట్టు ప్రక్కల గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న గ్రాసిమ్ ఇండస్ట్రీ వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 23మంది టీబి రోగులను దత్తత తీసుకొని వారికి సుమారు ఒక్కకరికి రూ 713 విలువ చేసే పౌష్టిక ఆహార, కిట్స్ డాక్టర్ వసుంధర చేతులు మీదుగా అందచేయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికిత్స పూర్తి అయ్యే వరకు ఈ కిట్స్ పంపిణి జరుగుతుందని తెలియచేశారు. గ్రాసిమ్ తరుపున ప్రతినిధులుగా క్రాంతికుమార్ మరియు ముని భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. వీరు తో పాటు పీహెచ్సి స్టాఫ్, సూపర్ వైజర్లు, ఆశా కార్యకర్తలు,టీబి రోగులు పాల్గొన్నారు.

# వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం అంతా కలిసికట్టుగా ముందుకు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని జనసేన పార్టీ భావిస్తోంది. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చేది తమ పార్టీయేనని జనసేనాని పవన్ కల్యాణ్ చెబుతున్నారు.మరోవైపు జనసేన తమతో కలసి వస్తే బాగుంటుందని టీడీపీ ఆశిస్తోంది. తమ రెండు పార్టీలు కలసి పోటీ చేస్తే వైసీపీని చిత్తుగా ఓడించొచ్చని టీడీపీ భావిస్తోంది. ఇంకోవైపు బీజేపీ తాము జనసేనతోనే కలసి పోటీ చేస్తామని అంటోంది. వైసీపీ టీడీపీ కుటుంబ పార్టీలు అవినీతి పార్టీలు అని చెబుతోంది. ఈ నేపథ్యంలో జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. జనసేన-టీడీపీ కలసి పోటీ చేస్తే తమ పార్టీ ఓడిపోవడం ఖాయమని భావిస్తున్న వైసీపీ నేతలు జనసేనపై నిప్పులు చెరుగుతున్నారు. దమ్ముంటే 175 సీట్లలో పోటీ చేయాలని సవాల్ విసురుతున్నారు. 175 సీట్లలో పోటీ చేస్తే పవన్ ను తాము ప్యాకేజీ స్టార్ అనబోమని అంటున్నారు. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోయి మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని వైసీపీ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. అందుకే పదే పదే పవన్ ను టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ పొత్తులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీకాకుళంలో ఒక పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న నాదెండ్ల పొత్తులపై త్వరలోనే ప్రకటన చేస్తామని తెలిపారు. మార్చి 14న ఇప్పటం గ్రామంలో జరిగిన సభలో పవన్ కల్యాణ్ వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం అంతా కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారని నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా బాధ్యత తీసుకోవాలని అందుకు తమ సహకారమందిస్తామని తమ అధినేత చెప్పారని వెల్లడించారు. పవన్ మాట ప్రకారం.. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు పూర్తి చేసుకుంటామని తెలిపారు. ఆ తర్వాత ఎన్నికలకు ఎలా సిద్ధం కాబోతున్నామో అందరికీ పారదర్శకంగా తెలియజేస్తామని తెలిపారు.యువతకు ఉద్యోగావకాశాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జాబ్ క్యాలెండర్ పేరుతో మభ్యపెట్టిందనిన నాదెండ్ల మనోహర్ తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ వ్యవహారాల కోసం కొత్తగా ఐదు లక్షల మంది గృహసారథులను నియమిస్తామంటున్నారని.. అది ప్రజాస్వామ్య బద్ధం కాదని తెలిపారు.

మరోవైపు తెలంగాణలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన కసరత్తును ఇప్పటికే ఆ పార్టీ ప్రారంభించింది. తెలంగాణలో 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకుల నియామకాన్ని పూర్తి చేసింది. తెలంగాణలో పోటీకి సిద్ధంగా ఉండాలంటూ ఇటీవల పార్టీ అధినేత పవన్కల్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో శ్రేణులను సిద్ధం చేస్తోంది.

# అర్హత గల ప్రతీ లబ్ధిదారుల గడప వద్దకే సంక్షేమ పథకాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో 50వ సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ.డికే పట్నం సచివాలయం పరిధిలో మొదటి రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి గల సమస్యలను పరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్ ని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్న, ఎమ్మెల్యే అలజంగి జోగారావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం చేసి నేటికీ 142 రోజులు కావచ్చి 49 సచివాలయంలలో పూర్తి చేసుకుని నేడు 50వ సచివాలయం గొచెక్కే గ్రామంలో చేపట్టిన శుభ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ తినిపించి సంతోషం పంచుకోవడం జరిగినది.పార్వతీపురం రూరల్: మండల పరిధిలో గల డికే పట్నం సచివాలయం పరిధిలో గోచేక్క గ్రామంలో సోమవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదటి రోజున చేపట్టి గ్రామంలో గల ప్రతీ ఒక్కరి ఇంటి గడపల వద్దన ప్రజలను నేరుగా కలుసుకుని గ్రామంలో గడప గడపకు కార్యక్రమం చేపట్టడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామం ఎంపీటీసీ సభ్యులు వాటిక సత్యవతి, సర్పంచ్ ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గ్రామ వైసీపీ నాయకులు గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గ్రామంలో గల పెద్ద వీది వద్దనుంచి ప్రారంభించి మిగతా వీదులు మీదుగా గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వైస్ చైర్మన్ సిద్ధ జగన్నాథ రావు, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బి రవి కుమార్, జీ శంకర్రావు, పి సూరి బాబు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఖరీం, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, బి రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజీ, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఆర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఏం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ కి పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్టు ఎంపిక



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ 2022 కు ఎంపికైన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బిజెపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న బి. కేశవ నాయుడు ను సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ అభినందించారు. పర్యావరణానికి ఉపయోగపడే విధంగా తయారు చేసిన పంట వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువుల తయారీ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో సృజినాత్మకను పెంపొందించాలని, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణల పట్ల ఆశక్తి పెంపొందేటట్లు విద్యను భోదించాలన్నారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో మార్గదర్శకం వహించిన ఉపాధ్యాయులను సంయుక్తకలెక్టరు అభినందించారు. 2022 డిసెంబర్ 10, 11 తేదీలలో తిరుపతి జిల్లాలోని గూడూరులో గల ఆదిశంకర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి 17 ప్రాజెక్టులు జాతీయస్థాయిలో పాల్గొనడానికి అర్హత సాధించాయి. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బిజెపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న బి. కేశవ నాయుడు తయారు చేసిన పంట వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువుల తయారీ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక అయింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనకు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎన్.గౌతమి బాల శాస్త్రవేత్త బి కేశవ నాయుడు సూచనలు అందజేసి మార్గదర్శకత్వం చేసారు. రాష్ట్ర పర్యాటక యువజన సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె. రోజా సెల్వమని, సీర్ట్ డైరెక్టర్ బి. ప్రతాపరెడ్డి ,ఎ పి కోస్ట్ మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై. అపర్ణ ,ప్రాజెక్టు మేనేజర్ దిలీశ్వర రావు తదితరుల సమక్షంలో ఆదివారం గూడూరులో జరిగిన సమావేశంలో ప్రశంసా పత్రము మెమొంటో అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ డి వి రమణ, ఉప విద్యాశాఖ అధికారి ఆర్ .విజయకుమారి మరియు పి. బ్రహ్మాజీ గారు, జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి. రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ కె.అయ్యప్ప, జిల్లా సైన్స్ ఆఫీసర్ జి.లక్ష్మణ్ తదితరులు పాల్గొని అభినందించారు. జనవరి 27 నుండి 31 వరకు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థిపాల్గొనను న్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. డి. వి. రమణ తెలిపారు.

# కడప స్టీల్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్

ఏపీలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కీలక ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇవాళ తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో జగన్ అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి రూ.23985 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో కడప స్టీల్ ప్లాంట్ తో పాటు మరికొన్ని కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి కార్యరూపం దాలిస్తే వేల సంఖ్యలో ఉద్యోగాలు లభించడం ఖాయం.

జగన్ అధ్యక్షతన ఎస్ఐపీబీ భేటీ సీఎం జగన్ అధ్యక్షతన క్యాంపు కార్యాలంయలో స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఇందులో కడప జిల్లాలో రూ.8,800 కోట్లతో జేఎస్ డబ్ల్యూ ఏర్పాటు చేయనున్న స్టీల్ ప్లాంట్ ప్రతిపాదనకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.23,985 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. వీటి ద్వారా భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు అవకాశం కలగబోతోంది.

కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో జేఎస్ డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండు విడతల్లో మొత్తంగా రూ.8,800 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మాణం కానుంది. మొదటి విడతలో రూ.3,300 కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. మొదటి దశలో ఏడాదికి 1 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, రెండో విడతలో ఏడాదికి 2 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లెక్కన మొత్తంగా ఏడాదికి 3 మిలియన్ టన్నుల ఉత్పత్తులు చేయబోతున్నారు. దీనికి త్వరలో పనులు ప్రారంభమవుతాయి. వీలైనంత త్వరగా ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం జగన్ ఈ సందర్భంగా కోరారు. వెనకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే ప్రక్రియలో ఇదొక గొప్ప ప్రయత్నమని సీఎం జగన్ అభివర్ణించారు. ఈ ప్లాంట్ రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయని, తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

1600 మెగావాట్ల అదానీ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులు రాష్ట్రంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టుకు కూడా ఎస్ఐపీబీ ఇవాళ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టులకు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.6,330 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ప్రత్యక్షంగా 4వేలమందికి ఉపాధి కలగబోతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో రైవాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ చేపట్టనున్నారు. 2024 డిసెంబర్లో ప్రారంభించి... నాలుగేళ్లలోగా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏడాదికి 4,196 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా వీటిని నిర్మిస్తున్నారు.

రూ.8855 కోట్లతో హైడ్రోస్టోరేజ్ ప్రాజెక్టులు అలాగే రాష్ట్రంలో మరో రూ.8,855 కోట్లతో నిర్మించే హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టులకు కూడా ఎస్ఐపీబీ ఇవాళ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ఎర్రవరం, సోమశిల వద్ద షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రెండు హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. వీటి ద్వారా 2100 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల ప్రాజెక్టు, 900 మెగావాట్ల రెండో ప్రాజెక్ట్ సోమశిల వద్ద ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది జులైలో ప్రారంభమై విడతల వారీగా ఐదేళ్లలో అంటే డిసెంబర్ 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రత్యక్షంగా 2100 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే శీతాకాలం ఇవి తినొద్దు



ఈ రోజుల్లో శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. యూరిక్ యాసిడ్ అనేది శరీరంలో తయారయ్యే వ్యర్థపదార్థం. మన శరీరం ప్యూరిన్ అనే పదార్థాన్ని జీవక్రియ చేసినప్పుడు.. యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. రక్తంలో యాసిడ్ పెరిగితే.. హైపర్యూరిసెమియా అంటారు. సాధారణంగా పురుషులలో 3.4-7.0 mg వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 mg వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

చలికాలంలో యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారికి.. మరింత కష్టంగా ఉంటుంది. గౌట్ కారణంగా వచ్చే నొప్పి, స్టిఫ్‌నెస్ వంటి లక్షణాలు తీవ్రం అవుతాయి. ఈ సీజన్‌లో యూరిక్ యాసిడ్ పేషెంట్స్.. వారి డైట్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకోవాలి. యూరిక్ యాసిడ్ సమస్యను పెంచే.. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే.. ఈ లక్షణాల నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

**కూల్ డ్రింక్స్/ తీపి పానీయాలు..** వీటిలో ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉంటుంది. ఫ్రక్టోజ్ గౌట్ ప్రమాదాన్ని పెంచుతుంది. చలికాలంలో కూల్ డ్రింక్, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని పండ్లలోనూ ఫ్రక్టోస్ శాతం ఉన్నా.. వాటిలో దాని పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.

**ఈ మాంసం తినొద్దు..** ప్యూరిన్స్ ఎక్కువగా ఉండే గొర్రె, మేక, బీఫ్ వంటివి తీసుకోకూడదు. అలాగే లివర్, కిడ్నీ, ఎముక మూలుగు, పేగులను తినకూడదు. చెపలు వంటివి వారానికి ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

**ఆల్కహాల్..** ఆల్కహాల్‌లో ప్యూరిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. మీకు అల్కహాల్ అలవాటు ఉంటే.. మానుకోవడం మంచిది. అల్కహాల్ తీసుకుంటే.. యూరిక్ యాసిడ్ స్థాయిలు కచ్చితంగా పెరుగుతాయి. దానితో పాటు వాటి లక్షణాలు కూడా పెరుగుతాయి.

**ఈ కూరగాయలు తినొద్దు..** ఆస్పరాగస్ పాలకూర, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, చిక్కుళ్లు, వివిధ రకాల బీన్స్, పుట్టగొడుగులలో ప్యూరిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు.. ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.

# చిన్న వయస్సులో గుండె సమస్యలకు ఇవే కారణం



శరీరంలో గుండె ఎంతో ముఖ్యమైన భాగం. మన బాడీ అంతటికీ గుండె రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం ద్వారా ఆయా శరీర భాగాలకు ఆక్సిజన్ అందించడంలో దీని పాత్ర చాలా కీలకమైంది. గుండెలో చిన్న సమస్య ఉన్నా ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గుండె సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఇంతకు ముందు వయసు పైబడిన వారు మాత్రమే గుండె జబ్బులు, గుండెపోటుకు గురయ్యేవారు. ఇప్పుడు యువతలోనూ గుండెపోటు మరణాలు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా మరణించారు. ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, శ్రమ అధికమైనా.. గుండె సమస్యలకు దారితీస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మనకు ఎంతగానో ఇష్టమైన ఆహారపదార్థాలు, మన హృదయానికి శత్రువని తాజా అధ్యయనంలో తేలింది. మీరు పాస్తా, పేస్ట్రీలు, వైట్ రైస్ తినడానికి ఇష్టపడితే.. మీ గుండె ధమనులు చిన్న వయస్సులోనే పనిచేయడం మానేస్తాయి. దీనిని మెడికల్ భాషలో ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని అంటారు.

**ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అంటే..**

చిన్న వయసులోనే గుండె సమస్యలు రావడాన్ని ప్రీమెచ్యూర్ హార్ట్ డిసీజ్ అంటారు. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఈ వర్గంలో వస్తుంది, దీనిని CAD అని కూడా పిలుస్తారు. CAD కారణంగా ధమనులలో (అథెరోస్క్లెరోసిస్) ఫలకం ఏర్పడుతుంది. దీని కారణంగా గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది..?

కొన్ని రకాల ధాన్యాలు మన గుండె పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, మరి కొన్ని గుండె ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయని తేలింది. మన ఆహార అలవాట్లపై ఆ అధ్యయనం నిర్వహించారు. శుద్ధి చేసిన ధాన్యాలు గుండె ధమనులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ పరిశోధనలో స్పష్టమైంది. అదే సమయంలో, తృణధాన్యాలు CAD ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ పేషెంట్స్, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు నింపిన ప్రశ్నాపత్రం ఆధారంగా ఇది తేల్చారు. శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక మొత్తంలో చక్కెర, నూనె తీసుకుంటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఇస్ఫాహాన్ యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ పరిశోధకుడు మహ్మద్ అమీన్ ఖాజావి గస్కరీ వివరించారు.

ఈ ఆహారం మీ గుండెకు శత్రువు..

శుద్ధి చేసిన ధాన్యాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ లిస్ట్‌లో వైట్ రైస్, వైట్ బ్రెడ్, మైదా, పాస్తా, నూడుల్స్, బంగాళాదుంప చిప్స్ ఉన్నాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే.. స్వీట్స్, బేగెల్స్, కేకులు, వాఫ్ఫల్స్, పేస్ట్రీలకు దూరంగా ఉండాలి. స్మూతీస్, ఫ్లేవర్డ్ యోగర్ట్, స్పోర్ట్స్ డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలి.

ఇవీ ప్రమాదకరమే..

స్మోకింగ్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ కారణంగానూ PCAD, CAD వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

ఈ ఆహారం మంచిది..

శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే.. చిన్నవయస్సులోనే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో తృణధాన్యాలు చేర్చుకుంటే.. గుండెను రక్షించుకోవచ్చు. మీ ఆహారంలో బ్రౌన్ రైస్, వోట్స్, బార్లీ, మొక్కజొన్న వంటి ధాన్యాలు చేర్చుకుంటే మంచిది.

# మీ జుట్టు సిల్కీగా మెరిసిపోవాలా



మెరిసే జుట్టు కోసం మీరు మంచి హెయిర్ మాస్క్ కోసం చూస్తున్నారా? అలా అయితే, మీ శోధన ఇక్కడ ముగుస్తుంది. ఈ పోషకమైన హెయిర్ మాస్క్‌కి మీ కిచెన్ ర్యాక్ నుండి 2 పదార్థాలు మాత్రమే అవసరం. ఇది మీకు చాలా సరసమైన ధరలో అందుబాటులో ఉంది. ఎందుకంటే ఇది మీ జుట్టును మెరిసేలా చేస్తుంది. ఈ హెయిర్ మాస్క్‌ని తయారు చేయడానికి మీకు కావలసిన మొదటి పదార్థం ఆకుపచ్చ కాయధాన్యాలు(పెసుళ్ళు), ఇది భారతీయ ఇళ్లలో ప్రధానమైనది. ఇందులో పోషకాలు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అరటిపండు మీ జుట్టుకు పోషణకు మరో గొప్ప పదార్థం. ఇది మీ జుట్టుకు అద్భుతాలు చేస్తుంది.

ఈ ఆర్టికల్‌లో మీరు ఇంట్లోనే ఈ అద్భుతమైన మాయిశ్చరైజింగ్ హెయిర్ మాస్క్‌ను ఎలా తయారు చేయాలో మరియు సిద్ధం చేసిన మాస్క్‌ని ఉపయోగించడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలుసుకుంటారు.

పెసుళ్ళు మరియు బాగా మాగిన అరటిపండు హెయిర్ మాస్క్ గ్రీన్ లెంటిల్ మరియు పండిన అరటి హెయిర్ మాస్క్ అనేది అద్భుతమైన హెయిర్ మాస్క్, ఇది మహిళలందరికీ మంచి ఫలితాలను ఇస్తుంది. ఎందుకంటే అరటిపండు మరియు పచ్చి శెనగలో ఉండే పోషక లక్షణాలు జుట్టు తంతువులను తేమగా మరియు మృదువుగా చేస్తాయి. ఆకుకూరల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టుకు బిల్డింగ్ బ్లాక్స్. మరో వైపు, అరటి జుట్టు ఆరోగ్యానికి అమృతం.

హెయిర్ మాస్క్ యొక్క ప్రయోజనాలు గ్రీన్ వెజిటేబుల్స్‌లో అవసరమైన విటమిన్లు, మినరల్స్ మరియు కొవ్వులు ఉంటాయి, ఇవి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. ఇందులో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. పండిన అరటిపండ్లు మీ స్కాల్ప్‌కు పోషణను అందిస్తాయి మరియు మీ జుట్టుకు సంపూర్ణ మెరుపును ఇస్తాయి. అలాగే, పొటాషియం మరియు సహజ నూనెలు సమృద్ధిగా ఉంటాయి, ఇది జుట్టును మృదువుగా చేయడానికి మరియు జుట్టు యొక్క సహజ స్థితిస్థాపకతను సంరక్షించడానికి సహాయపడుతుంది. అరటిపండు జుట్టు చిట్లడం మరియు చుండ్రును నివారిస్తుంది.

హెయిర్ మాస్క్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ మాస్క్‌ను తయారు చేయడానికి, మీరు పచ్చిమిర్చిని రాత్రంతా నానబెట్టాలి లేదా బాగా ఉడకబెట్టి మెత్తగా పేస్ట్ చేయాలి. ఇప్పుడు బాగా పండిన అరటిపండు తొక్క తీసి గిన్నెలో వేసి మెత్తగా చేయాలి. రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు మీ జుట్టును విడదీసి, మీ తలపై మరియు మీ జుట్టు పొడవునా అప్లై చేయండి. 15-20 నిమిషాలు పొడిగా ఉండనివ్వండి. తర్వాత, మెత్తగా స్క్రబ్ చేసి తేలికపాటి షాంపూతో కడగాలి.

ఈ హెయిర్ మాస్క్‌ని వారానికి రెండు సార్లు అప్లై చేయడం వల్ల మీ జుట్టు రాలడం మరియు మీ జుట్టు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ హెయిర్ మాస్క్ ఏ వయస్సు వారికైనా సరిపోతుంది మరియు పురుషులు కూడా ఉపయోగించవచ్చు. ఈ మాస్క్ సిల్కీ హెయిర్ పొందడానికి మీకు సహాయపడుతుంది.

# తినేటప్పుడు చేసే ఈ తప్పులే బరువు పెరగడానికి కారణం



అధిక బరువు ఇప్పుడు పెద్ద సమస్యగా మారిపోయింది. ఊబకాయం ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారింది. బరువు తగ్గడానికి, ఫ్యామిలీ ప్యాక్ పోగొట్టుకోవడానికి చాలా మంది వ్యాయామాలకు వెళ్తుంటారు.. డైట్ పాటిస్తుంటారు. అయితే కొందరు ఎంత డైట్ చేసినా బరువు మాత్రం తగ్గరు.

తినేటప్పుడు చేసే ఈ తప్పుల వల్లే ఎక్కువ మంది బరువు పెరుగుతుంటారు. అసలు ఆ తప్పులు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

తగినంత ప్రోబయోటిక్స్ తీసుకోకపోవడం ఆరోగ్యకరమైన జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి, ప్రేగుల్లో బ్యాక్టీరియా యొక్క మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి పెరుగు వంటి ప్రోబయోటిక్స్‌ను తగినంతగా తీసుకోవాలి. వీటి వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావు. ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. అలాగే మలబద్ధకం లాంటి సమస్యలు దరిచేరవు.

కొవ్వు పదార్థాలను తగినంతగా తీసుకోకపోవడం బరువు తగ్గాలన్నా, మంచి బరువు మెయింటైన్ చేయాలన్నా కొవ్వు అస్సలే తినొద్దని కొందరు అనుకుంటారు. కొవ్వు పదార్థాలను పూర్తిగా దూరం పెడతారు. అయితే శరీరానికి శక్తి వచ్చేది కొవ్వు పదార్థాల నుండే. కాబట్టి రోజు శరీరానికి ఎంత అవసరమో అంత కొవ్వు తీసుకుంటేనే ఆరోగ్యం బాగుంటుంది. రోజంతా ఎనర్జెటిక్‌గా ఉంటారు. అయితే చెడు కొవ్వును కాకుండా మంచి కొవ్వును తీసుకోవాలి. గింజలు, అవకాడోలు, ఆలివ్ నూనె మొదలైన కొవ్వు ఆమ్లాలను తీసుకోవడం చాలా ముఖ్యం. గుండె ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం.

సమతుల్య ఆహారం తీసుకోకపోవడం తీసుకునే ఆహారం సమతుల్యంగా ఉందో లేదో అనేది చాలా చాలా ముఖ్యం. సమతుల్య ఆహారం అంటే.. అందులో కొవ్వులు, ఫైబర్, పోషకాలు, విటమిన్లు అన్నీ శరీరానికి కావాల్సినంతగా ఉండటం ముఖ్యం. తాజా పండ్లు, కూరగాయలు, మాంసం, కోడి గుడ్లు, నూనెలు తీసుకోవడమే సమతుల్య ఆహారం. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల సగం రోగాలను దూరం ఉంచవచ్చు.

అల్పాహారం చేయకపోవడం ఉదయం రాజులా తినాలి, మధ్యాహ్నం రాకుమారుడిలా తినాలి, రాత్రి పేదవాడిగా తినాలి. అనేది నానుడి. అంటే ఉదయం వేళ మంచి ఆహారం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలి. పగటివేళ మితాహారం తీసుకోవాలి, రాత్రి వేళ చాలా తక్కువ మాత్రమే తినాలి. అల్పాహారం చేయకపోవడం వల్ల మధ్యాహ్నం ఎక్కువ మొత్తంలో తినాల్సి వస్తుంది. అలాగే రాత్రి కూడా ఎక్కువ తినేస్తాం. దీని వల్ల బరువు పెరుగుతాం.

అదే నూనెను మళ్లీ ఉపయోగించడం స్వీట్లు, చిరుతిళ్లు చేసినప్పుడు ఎంతో కొంత నూనె మిగిలిపోతుంది. ఈ నూనెను మళ్లీ మరో వంటకానికి ఉపయోగిస్తారు చాలా మంది. కానీ ఇలా చేయడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకోవడం జరుగుతుంది.

# ఇవి తింటే.. లివర్‌లో చెత్త బయటకు వస్తుంది..!



మన శరీరంలోని అతి ముఖ్యమైన భాగాల్లో లివర్ ఒకటి. విటమిన్లు, గ్లూకోజ్, విటమిన్లు, ఐరన్ వంటి వాటిని నిల్వ చేసుకొని అవసరమైనపుడు శక్తిని విడుదల చేస్తుంది. తిన్న ఆహారం జీర్ణం కావడానికి పోషకాలు అందడానికి ఉపయోగపడే పైత్యరసాన్ని విడుదల చేస్తుంది. రక్తంలో గ్లూకోజ్ మోతాదులు స్థిరంగా ఉండటానికి ఇది తోడ్పడుతుంది. రక్తంలో కలిసే వ్యర్థాలను, విషతుల్యాలను బయటకు పంపిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే.. శరీర వ్యవస్థలన్నీ కుప్పకూలుతాయి. ఈ క్రమంలో కాలేయాన్ని సురక్షితంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. శరీరాన్ని డీటాక్స్ చేసే లివర్‌ను కూడా శుభ్రం చేయడం చాలా ముఖ్యమని చెబుతున్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తాయి..

లివర్‌లో మలినాలు పేరుకున్నప్పుడు.. కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

**తీపి ఎక్కువగా తినాలనిపించడం:** కడుపు నొప్పి, అనారోగ్య భావన, దద్దుర్లు, దురద, గ్యాస్, ఎసిడిటీ, శరీరం నుంచి వాసన, ఒత్తిడి, ఆందోళన, మానసిక కల్లోలం.

**బాదం..** బాదంలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఇ ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడుతుందని, లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుందని స్పష్టం చేస్తున్నాయి. మీ లివర్‌ను హెల్తీగా ఉంచుకోవడానికి రోజు.. నానబెట్టిన బాదం గింజలు తింటే.. మంచిది.

**బీట్‌రూట్..** బీట్‌రూట్‌లో బీటాలైన్ అనే ఫైటోన్యూట్రియెంట్ ఉంటుంది, ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు కారణం అవుతుంది. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్‌లో బీటాలైన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది లివర్ ఇన్ఫ్లమేషన్, లివర్ సమస్యలు రాకుండా కాపాడుతుంది. బీటీరూట్ తీసుకుంటే, శరీరంలో డీటాక్స్ ఎంజైమ్స్ పెరుగుతాయి. ప్రతి రోజు బీట్ రూట్ జ్యూస్ తీసుకుంటే.. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.

**సిట్రస్ పండ్లు..** నిమ్మ, ఆరెంజ్, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి హై ఫ్యాట్ డైట్ శారీరక ఒత్తిడిని తొలగిస్తాయి. ఈ పండ్లు తింటే.. లివర్‌లో టాక్సిన్స్ తొలగుతాయి. మీ తరచుగా సిట్రస్ పండ్లు తింటే.. లివర్ డీటాక్స్ అవుతుంది.

**గ్రీన్ టీ..** గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు లీవర్ డీటాక్స్‌కు సహాయపడతాయి. గ్రీన్ టీ లివర్‌లోని విష పదార్థాలను నీటిలో కరిగేలా చేసి న్యూట్రల్ చేస్తాయి. మూత్రం ద్వారా వాటిని తొలగించడంలో సహాయపడుతుంది.

**ద్రాక్ష..** నలుపు ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్ల స్థాయిని పెంచే.. రెస్వెరాట్రాల్ ఉంటుంది. గ్రేప్ జ్యూస్ తరచుగా తాగితే.. లివర్ ఇన్ఫ్లమేషన్ నుంచి రక్షిస్తుంది.

**వాల్‌నట్స్..** వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫ్యాటీ యాసిడ్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్స్‌లో ఒమేగా 6, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా మెండుగా ఉంటాయి. వీటితోపాటు పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. వాల్‌నట్స్ ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# తులసి, వేప తీసుకుంటే..రక్తంలో వ్యర్థాలు తొలగి బ్లడ్ ప్యూరిఫై అవుతుంది



శరీరానికి అతి ముఖ్యమైనది రక్తం. శరీరంలోని అన్నిఅంగాలకు కావల్సిన పోషకాల్నిఅందించేది రక్తమే. ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి.

రక్తం ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి. రక్తంలో వ్యర్థాలుంటే వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. రక్తంలో వ్యర్థ పదార్థాల వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా ఉత్పన్నమౌతుంటాయి. ఆరోగ్యంగా ఉండాలంటే రక్తాన్ని శుభ్రం చేయడం చాలా అవసరం. డైట్‌లో కొన్ని వస్తువుల్ని చేర్చడం ద్వారా రక్తాన్ని శుభ్రం చేయవచ్చు.

**తులసి:** తులసిలో న్యూట్రియంట్లు పుష్కలంగా ఉంటాయి. తులసి ఆకుల్లో ఉండే ఆక్సిజన్ కారణంగా రక్తం శుభ్రమౌతుంది. ఇందులో యాంటీ సెప్టిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి వ్యాధుల్ని దూరం చేయడంలో దోహదపడతాయి. తులసి అనేది ఇమ్యూన్ సిస్టమ్‌ను బలంగా చేస్తుంది.

**వేప:** వేప రక్తాన్ని శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీసెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వేపాకుల్ని నమిలి తినడం వల్ల శరీరం డీటాక్స్ అవుతుంది. రక్తంలో ఉండే వ్యర్థాలు దూరమౌతాయి. వేపాకులు శరీరాన్ని పూర్తిగా ఆరోగ్యంగా మార్చుతాయి.

**బీట్‌రూట్:** బీట్‌రూట్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్‌లో బీటో సయామిన్ ఉంటుంది. ఇది రక్తాన్ని శుభ్రం చేసే పని చేస్తుంది. బీట్‌రూట్ జ్యూస్ లేదా బీట్‌రూట్ సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. చాలా వ్యాధుల్ని కూడా దూరం చేస్తుంది.

**పసుపు:** పసుపు ఔషధ గుణాలతో నిండి ఉంటుంది. ఇందులో యాంటీసెప్టిక్ గుణాలు రక్తాన్ని శుభ్రం చేస్తాయి. ఇందులో ఉండే కర్‌క్యూమిన్ ఆరోగ్యానికి ప్రయోజనకరం. పసుపు తీసుకోవడం వల్ల రెడ్ బ్లడ్ సెల్స్ పెరుగుతాయి. ఐరన్ లోపం దూరమౌతుంది.

**బెల్లం:** బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో పేరుకున్న వ్యర్థాల్ని చాలా సులభంగా తొలగించగలదు. బెల్లం తినడం వల్ల ఐరన్ లోపం దూరమౌతుంది. బెల్లంతో జీర్ణ సంబంధిత సమస్యలైన అజీర్తి, మలబద్ధకం దూరమౌతాయి. బెల్లం తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది.

**వెల్లుల్లి:** వెల్లుల్లి రక్తానికి చాలా చాలా మంచిది. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లి తినడం వల్ల రక్తం శుభ్రమౌతుంది. బెల్లంతో బ్లడ్ ప్రెషర్ కూడా నియంత్రణలో ఉంటుంది.

# స్పందనకు 143 వినతులు



**విజయనగరం:** సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందనకు ప్రజల నుండి 143 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 24, డి.ఆర్.డి.ఏ.కు 01, హౌసింగ్ కు 10, మున్సిపల్ శాఖకు 08, ఇతర శాఖలకు సంబంధించి 03 అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 97 వినతులు అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి, డి.ఆర్.ఓ గణపతి రావు ఉప కలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు.

అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులతో మాట్లాడి వారికీ సరైన సమాధానాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. అదే విధంగా కమ్యూనిటీ అవసరాలపై అందిన ఆర్జీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజా అవసరాల కోసం పదే పదే రాకూడదని త్వరగా పరిష్కరించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీలలో భాష్యం విద్యార్థి ప్రతిభ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ మాసంలో జరిగిన రాష్ట్రస్థాయి తెలుగు భాషా ప్రతిభా పోటీలలో పిఠాపురం భాష్యం టెన్త్ క్లాస్ విద్యార్థి వై శ్రీ వర్ధన్ స్థాయిలో మొదటి స్థానం సంపాదించారని భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలిపర్తి వేణు తెలిపారు.. పిఠాపురం భాష్యం పాఠశాల నుండి 232 మంది ఈ పరీక్షకు హాజరవుగా చిరంజీవి వర్ధన్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించుకోవడం చాలా గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు.

విద్యార్థిని పాఠశాల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ మరియు జోనల్ బాధ్యుడు గోవిందరాజు అభినందించారు.

ఈ సందర్భంగా భాష్యం పాఠశాల తెలుగు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోల్పర్తి వేణు గారు మరియు ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ గారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డ్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వ వార్డ్ పరిధిలో రాజ్యలక్ష్మి ప్యాలస్ సమీపంలో జీవీఎంసీ వారి నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, దానయ్య, దుగ్గపు రాజేంద్ర, మింది గోవిందా, కర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అర్జీని పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా.. అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, పెన్షన్లు, సర్వే తదితరాలకు సంబంధించి మొత్తం 290 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని.. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరో సుమన్ మర్యాదపూర్వం కలిసిన అండిబోయిన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** నగరానికి విచ్చేసిన సినీ హీరో సుమన్ సుమన్ తల్వర్ని ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసారు. యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత గౌడ వాణి అనుములు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనకు సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్ తల్వార్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి గీత కార్మికుల కొరకు ఎంతో కృషి చేశారని కొంతమంది గీత కార్మికులు చెట్టు పై నుంచి పడి గాయాలపాలై వృత్తి చేసుకోలేని కార్మికులను పరామర్శించి వారికి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించి వారికి రావాల్సిన హక్కుల కోసం అధికారులకు నాయకులకు వినతి పత్రాలు ఇచ్చి ఎంతగానో కృషి చేసి గవర్నమెంట్ ద్వారా గీత కార్మికులకు కావలసిన బెనిఫిట్స్ కోసం వారికున్న కష్టాలను ప్రభుత్వానికి తెలియజేసిన దానిలో అంది బోయిన లక్ష్మి పాత్ర చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పిల్లి నూకరాజు, అండి బోయిన అప్పారావు , సంపంగి ఈశ్వరరావు , బత్తిన నాగరాజు , బత్తుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో లక్షా 90 వేల వీధి వర్తకులకు స్వానిధి రుణాలు

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద ఆంధ్రప్రదేశ్లో ఇప్పటి వరకు 1,90,433 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. రాజ్యసభలో శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ 2020-21 ఆర్థిక సంవత్సరంలో 1,12,744 మందికి, 2021-22 లో 70,415 మందికి, 2022-23 లో 7,274 మందికి మొదటి దశ కింద ఒక్కొక్కరికి 10 వేల రూపాయల రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి తీసు కున్న రుణం సక్రమంగా చెల్లించిన వారికి రెండవ దఫా రుణం కింద 20 వేల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు.

మూడవ దశ కింద 251 మందికి 50 వేల రూపాయల రుణం అందించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వడ్డీ సబ్సిడీ కింద 3 కోట్ల రూపాయలు, క్యాష్ బ్యాక్ కింద కోటి 65 లక్షల రూపాయలు లబ్దిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 4 నాటికి పీఎం స్వానిధి పథకం కింద రుణాల కోసం ఏపీ నుంచి 4 లక్షల దరఖాస్తులు అందగా అందులో 67,404 దరఖాస్తులు అర్హత లేనివిగా గుర్తించి తిరస్కరించినట్లు తెలిపారు. 16,118 దరఖాస్తులు మంజూరు దశలో ఉన్నాయని, 29,853 మంది బ్యాంకులకు అందుబాటులో లేని కారణంగా రుణాల పంపిణీ పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి వివరించారు.

కోవిడ్ మహమ్మారి కారణంగా కుదేలైన వీధి వర్తకులు తిరిగి వారి వ్యాపార కార్యకలాపాలను కొనగించుకునేందుకు వర్కింగ్ కాపిటల్ కింద 10 వేల రూపాయలు రుణం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి పథకాన్ని 2020 జూన్ 1న ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించిన వారికి రెండవ దఫా రుణం కింద 20 వేలు, మూడవ దఫా కింద 50 వేల రూపాయలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సకాలంలో రుణం చెల్లించిన వారికి తీసుకున్న రుణంపై 7% వడ్డీ రాయితీ, డిజిటల్ చెల్లింపులు చేసిన వారికి క్యాష్ బ్యాక్ కింద ఏడాదికి 1200 రూపాయలు చెల్లించినట్లు మంత్రి పేర్కొన్నారు.

## బాండ్రిక్స్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్రం ఆమోదం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అచ్యుతాపురంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి కృతజ్ఞతలు తెలిపారు. అచ్యుతాపురంలో బ్రాండ్ క్స్ కంపెనీలో పురుషులు మహిళా ఉద్యోగులు వేలల్లో ఉన్నారని వారికి ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం కల్పించాలని ఇప్పటికే పార్లమెంట్లో అనేకమార్లు కోరగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పార్లమెంట్లో వేసిన ప్రశ్నకు గాను ఆ శాఖ మంత్రి బదులుగా ఎంపీ సత్యవతి ఈ మేరకు ప్రకటించారు. అంతకు ముందు పార్లమెంట్లో ప్రశ్నిస్తూ ప్రతి జిల్లాలో,ఉద్యోగుల రాష్ట్ర బీమాకు సంబంధించి ఒక కార్పొరేషన్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందా అని అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీసెట్టి వెంకట సత్యవతి పార్లమెంట్ లో ప్రశ్నించారు. అలా అయితే జిల్లాల వారీగా దాని వివరాలు ను కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ఎస్ ఐ సి ఆసుపత్రుల సంఖ్య తెలపాలన్నారు. ఆంధ్రాలో కొత్త ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి అభ్యర్థనలు పొందిందా అని అడిగారు. కార్మిక మరియు ఉపాధి రాష్ట్ర మంత్రి రామేశ్వర్ తెలి మాట్లాడుతూ ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అనేది కొనసాగుతున్న ప్రక్రియగా పేర్కొన్నారు. ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ నిబంధనలకు అనుగుణంగా ఒక ప్రాంతంలో బీమా చేయబడిన వ్యక్తుల సంఖ్యపై ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అభ్యర్థనల సమ్మతి మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 కొత్త ఈ ఎస్ ఐ ఆసుపత్రులు మరియు 18 కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు ఈ ఎస్ ఐ కార్పొరేషన్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్నారు. అచ్చుతాపురంలో ఈఎస్ఐ ఆసుపత్రికి అంగీకారం తెలిపారు.

# చారిటీ బాక్సు ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చారిటీ బాక్సు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెదవాల్తేరులోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు సోమవారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. చారిటీ బాక్సు సభ్యురాలు ఉమాకుమారి ఈ దుప్పట్లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది చలికాలంలో దుప్పట్ల పంపిణీ ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆ పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది చారిటీ బాక్సు అధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. ఈ హెూమ్లో 30 మందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశామని తెలిపారు. అల్లిపురంలోని హెూమ్లో కూడా 70 మందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశామన్నారు. చారిటీ బాక్సు తరుపున చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లలు లేవన్నారు. చేసే సాయం చిన్నదైనా నిబద్ధతతో చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా చారిటీ బాక్సు సభ్యులు దొలూరి శంకరరావు, వురిటి శ్రీనివాసరావు మాట్లాడుతూ చారిటీ బాక్సును ఏదో ఒక ప్రాంతానికి పరిమితం చేయకుండా.. వివిధ జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సభ్యుల సేవా నిరతి వెలకట్టలేనిదన్నారు. అన్నదానాలు, నిత్యావసరాల పంపిణీతో పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతినెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెూమ్ మేనేజర్ మురళి, దశరథ్, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే ఆవశ్యకతను రైతులకు తెలియజేయండి

**విజయనగరం:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే ఆవశ్యకతను రైతులకు విడమరిచి చెప్పాలని, వారికి ముందుస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతే ప్రక్రియను మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, డ్రోన్ల వినియోగం, సాంకేతిక అంశాలపై జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సూర్యకుమారి సమగ్ర భూ సర్వే ఆవశ్యకతను, ప్రయోజనాలను వివరించారు. ప్రతి దశలో జరిగే విషయాన్ని రైతులు తెలియపరచాలని, రీ-సర్వే ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాల గురించి వివరించాలని చెప్పారు.

సర్వే నిర్వహించే ముందు ఆయా గ్రామాల్లోని రైతులందరికీ ముందుస్తు సమాచారం తెలియపరచాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పరిధిలో ఉండే పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయం తీసుకొని ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో భాగంగా వీఆర్వోలు, సర్వేయర్ల నుంచి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ల పాత్రను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. డీటీలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, రీ సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాల్సిన భాధ్యత వారిపైనే ఉందని పేర్కొన్నారు. విధానపరమైన, చట్టపరమైన, సాంకేతికరపమైన అన్ని అంశాలపై డీటీలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

శిక్షణ సదస్సులో కె.ఆర్.ఆర్.సి. విభాగం ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వే విభాగం సహాయ సంచాలకులు త్రివిక్రమరావులు పలు అంశాలపై సర్వేయర్లకు, వీఆర్వోలకు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు.

## ఈనెల 25న అనకాపల్లితూర్పుకాపు వెల్ఫేర్ అసోసియేషన్ వన సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గ తూర్పు కాప వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25న ఇక్కడ కొత్తూరు శ్రీ సత్యనారాయణ స్వామి కొండ వద్ద భారీ ఎత్తున వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పలక రాము, యడ్ల త్రినాధ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సతనారాయణ, రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర విప్ చోడవరం శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ, మాజీమంత్రి విశాఖ నార్త్ శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి విశాఖ శాసనసభ్యుడు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, రాష్ట్ర తూర్పు కాపు సంఘ చైర్మన్ మామిడి శ్రీకాంత్ తో పాటు ఉత్తరాంధ్రలోని నాయకులు హాజరు కానున్నారని వారు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రాము, త్రినాథ్ చెప్పారు.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన వైకాపా మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండల వైఎస్ఆర్సీపీ అధ్య క్షుడిగా నియమించినందుకు పెందుర్తి శాసన సభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మ శ్రీ ఆదేశాలతో మరియు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనువాస రావు , జడ్పిటిసి పైల సన్యాసి రాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు , బూస అప్పల రాజు , పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, పరవాడ సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు సహాకారంతో నియమించి నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్తానని రామారావు అన్నారు.

# అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులపై వెంటనే తగిన చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డి ఆర్ ఓ పి వెంకటరమణ దరఖాస్తులు స్వీకరించారు. డీఆర్ఓ వికలాంగుల వద్దకు స్వయంగా వెళ్లి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు స్పందనకు 176 అర్జీలు వచ్చాయి.

# అమెజాన్. ఇన్ క్రిస్మస్ షాపింగ్ స్టోర్

**నేషనల్, (విశాఖ సమాచారమ్):** షాపింగ్ అవసరాలు మరియు కోరికల జాబితాలను మీ కోసం మరియు మీరు ఇష్టపడే వారి కోసం Amazon.in ప్రత్యేకంగా రూపొందించబడిన 'క్రిస్మస్ స్టోర్ ' తో నెరవేర్చడం ద్వారా మీ రహస్యమైన శాంతా జాబితాలను సిద్ధం చేసుకోండి మరియు క్రిస్మస్ ఆనందాన్ని వ్యాప్తి చేయండి. క్రిస్మస్ అలంకరణ, బహుమతి సెట్స్, పార్టీ అవసరాలు, స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, కిరాణా & కుటుంబ అవసరాలు, ఇంటి అలంకరణ, ఎలక్ట్రానిక్స్, యాక్ససరీస్, అమేజాన్ డివైజెస్, ఫ్యాషన్ మరియు సౌందర్య అవసరాలు మరియు ఇంకా ఎన్నో వాటి నుండి విస్తృత శ్రేణి ఉత్పత్తులు పై స్టోర్ ఎన్నో డీల్స్ మరియు ఆఫర్స్ ను అందిస్తోంది. స్టోర్ 25 డిసెంబర్ 2022 వరకు లైవ్ లో ఉంటుంది.

ఆనందాన్ని వ్యాప్తి చేయడానికి మరియు తమ ఇళ్ల నుండి సౌకర్యవంతంగా తమ షాపింగ్ మరియు బహుమతుల అవసరాలను నెరవేర్చడానికి కస్టమర్స్ కోసం అన్నీ ఒకే చోట లభించే వేదికగా Amazon.in పై 'క్రిస్మస్ స్టోర్ ' ప్రత్యేకంగా రూపొందించబడింది. కస్టమర్స్ తాము ఇష్టపడే బ్రాండ్స్ యైన హిమాలయ, ద హెూల్ ట్రూత్, ఫెరెరో రోషర్, హర్షీస్, డ్యూక్స్, బేకర్స్ డజన్, బెవ్ జిల్లా, శామ్ సంగ్, వన్ ప్లస్, సోనీ, ఫాస్ట్ ట్రాక్, గివా, హప్పిలో, రెడ్మీ మరియు ఇంకా ఎన్నో వాటి నుండి షాపింగ్ చేయవచ్చు.

అమేజాన్ షాపింగ్ యాప్ పై అలెక్సాను ఉపయోగించి 'క్రిస్మస్ స్టోర్' లో ప్రవేశించడానికి కస్టమర్స్ తమ వాయిస్ ను కూడా ఉపయోగించవచ్చు. యూజర్స్ యాప్ పై ఉన్న మైక్ ను ట్యాప్ చేసి ఇలా అనాలి - "అలెక్సా, క్రిస్మస్ స్టోర్ కు వెళు ", మీరు నేరుగా స్టోర్ కు వెళ్తారు.

# ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు



**విజయనగరం:** ప్రజాభిప్రాయానికి అనుగుణంగా, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించే విధంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. ప్రజా ప్రణాళిక ప్రచారం-2022లో భాగంగా, గ్రామస్థాయి, మండల స్థాయి అభివృద్ధి ప్రణాళికల తయారీపై విజయనగరం మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు, స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, ప్రజలను భాగస్వాములను చేస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకొని గ్రామ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. పాలనావ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో, 72,73వ రాజ్యాంగ సవరణ చేశారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలన ప్రజలకు మరింత చేరువ అయ్యిందని, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాల ద్వారా పేదరిక నిర్మూళనకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్యం, పిల్లల స్నేహపూర్వక వాతావరణం, నీటి సమృద్ధి, హరిత గ్రామాలు, పరిశుభ్రత, స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, సామాజిక భద్రత లక్ష్యాలుగా గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

ఇప్పటికే రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన జరుగుతోందని, అవినీతి, లంచగొండితనం పూర్తిగా తగ్గాయని అన్నారు. ఎటువంటి సిఫార్సులకు తావివ్వకుండా, రాజకీయాలకు అతీతంగా, అందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. జనవరిలో ఉత్తమ గ్రామాలను ఎంపిక చేస్తామని, మొదటి బహుమతి క్రింద రూ.20లక్షలు, ద్వితీయ బహుమతి క్రింద రూ.%--%10 లక్షలు నిధులను కేటాయిస్తామని ప్రకటించారు. అభివృద్ధిలో గ్రామాల మధ్య పోటీతత్వాన్నిపెంచడమే దీని వెనుక లక్ష్యమని కోలగట్ల స్పష్టం చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిపి మామిడి అప్పలనాయుడు, జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, గాజులరేగ అధ్యక్షులు జమ్ము మధుసూదనరావు, వైస్ ఎంపిపిలు కె,నారాయణరావు, కొసర నిర్మల, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తాశీల్దార్ బంగార్రాజు, ఇతర మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడ్కో గృహ ప్రవేశాలు జరగాలనే ఆకాంక్ష దిశగా ముందస్తు పర్యటన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు టిడ్కో గృహప్రవేశం లు జరగాలని ఆకాంక్ష దిశగా పర్యటన చేస్తున్నామని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.వారి యొక్క అధికారిక పర్యటనలో భాగముగా బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి చిన అప్పలనాయుడు ని వారి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం దుశ్శాలు వాతో ఘనముగా సత్కరించడం జరిగింది. శాసన సభ్యులు వారికి ప్రస్తుతం నిర్మాణం లో ఉన్నటువంటి ప్రాజెక్ట్ గురుంచి సవివరముగా తెలియజేయడం జరిగింది. బొబ్బిలి రామన్న దొరవలస దగ్గర ఉన్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారుల తో కలిసి పర్యటించడం జరిగింది మరియు పూర్తి చేయవలసి ఉన్నటువంటి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్.ఏ.ఎల్. ఎస్.ఆర్ పనులను పరిశీలించడం జరిగింది. బొబ్బిలిలో 1680 వై.యెస్.ఆర్ జగనన్న నగర్ జంత్రీ గృహసముదాయాలను టిడ్కో ఇంజనీర్లుతో కలసి పరిశీలించడం జరిగింది, తదుపరి మొత్తంగృహాలను పూర్తి స్థాయి సదుపాయాలతో దశల వారీగా లబ్ధిదారులకు మార్చ్ -23 నాటికి లబ్ధిదారులకు అందించే విధముగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది.టిడ్కో నిర్మిస్తున్న గృహాలు రెండు లక్షల అరవై రెండు వేలు గృహాలలో 300 చదరపు అడుగుల గృహాలు 143600 వీటిని కేవలం ఒక్క రూపాయి కే ఇస్తూ అలాగే 365 చదరపు అడుగుల గృహాలు 44312మరియు 430 చదరపు అడుగుల గృహాలు 74304 గృహాలు లబ్ధిదారులు కట్టవలసిన ముందస్తు ధరావత్తు సగానికి తగ్గించుటవలన రాష్ట్ర ప్రభుత్వం నకు 4300 కోట్లు రిజిస్ట్రేషన్ లు అన్ని కేటగిరీ లు ఉచితంగా మరో 1000 కోట్లు అందిస్తున్న ప్రభుత్వంముఖ్యమంత్రి యూ ఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే విధముగా రాష్ట్రములో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టినటు వంటి అన్ని పురపాలక సంఘాలలో పర్యావరణం పరిరక్షించే విధముగా అవలంభించే విధముగా బయో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని కోరడమైనది. నిర్మాణం లో ఉన్నటువంటి పై పట్టణాలలో గల గృహసముదాయాలను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం పూర్తిస్థాయిలో ఇళ్లను లబ్ధిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది మరియు ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మరియు మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది. టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ , డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ల్.టి.సి అందరూ సమనవ్యయము చేసుకొంటూ లబ్ధిదారులకు ఋణమంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమములో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్.బాలకృష్ణ మునిసిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, టి.పి. ఆర్. ఓ.జగన్నాథ రావు, సి.ఎల్.టి.సి, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# 2జీ ఇథనాల్ రిఫైనరీలకు ఆర్థిక సాయం

**న్యూఢిల్లీ:** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను మిశ్రమం చేయాలన్న లక్ష్య సాధనలో 2జీ (రెండో తరం) ఇథనాల్ కీలకం కానున్నట్లు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. అందుకోసం 2జీ బయో ఇథనాల్ రిఫైనరీల ఏర్పాటుకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి ప్రశ్నకు రాతపూర్వకంగా బదులిస్తూ చెప్పారు. ప్రభుత్వ ఆయిల్ రంగ సంస్థలు ఈ ఏడాది నవంబర్ 15 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 16.19 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గడిచిన 5 సంవత్సరాలలో 385.92 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

2025 నాటికి పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని సాధించేందుకు రెండో తరం ఇథనాల్ ఉత్పత్తిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ప్రధాన మంత్రి జేఐ-వన్ (జీవ్ ఇంధన్- వాతావరణ్ అనుకూల్ ఫసల్ అవశేష్ నివారణ్) యోజన పథకం కింద సెల్యులోసిక్, లింగో సెల్యులోసిక్ బయోమాస్ నుంచి అలాగే పెట్రో కెమికల్ మార్గం ద్వారా 2జీ ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు 2 జీ ఇథనాల్ బయో రిఫైనరీస్‌ను పెద్ద ఎత్తు ఏర్పాటు చేయాలని తలపెట్టినట్లు మంత్రి వెల్లడించారు.

ఈ రిఫైనరీలకు తగిన విధంగా ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం నోటిఫికేషన్ కూడా విడుదల చేసినట్లు తెలిపారు. వరి దుబ్బు, ఇతర పంట వ్యర్థాల ఆధారిత 2జీ ఇథనాల్ బయో రిఫైనరీలు పంజాబ్, హర్యానా, ఒడిశా, అస్సాం రాష్ట్రాల్లో ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. హర్యానాలోని పానిపట్‌లో నెలకొల్పిన బయో రిఫైనరీని జాతికి అంకితం చేసినట్లు తెలుపారు. బయోమాస్ సేకరణ కోసం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు వివిధ రాష్ట్రాలు, రైతులు, ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు.

# శ్రీ నూకంబిక అమ్మవారి మొక్కుబడి తీర్చుకున్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఎల్లవేల్పు, కోరిన కోర్కెల్లో తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కుటుంబ సమేతంగా దర్శించుకుని తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రి అమర్నాథ్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ కుటుంబ సభ్యులు అమ్మవారి ఘటాన్ని తలపై పెట్టుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ బేడ మండపంలో మంత్రి అమర్నాథ్ దంపతులకు ఈవో చంద్రశేఖర్, వైసీపీ యువనేత దాడి జయవీర్ , మంత్రిని సాలువతో సత్కరించి నూకాంబికా అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, విశాఖ మై డియర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అన్నమురెడ్డి ఆదిపు రాజ్, గొల్ల బాబురావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సి బి ఛైర్మన్ సుకుమార్ వర్మ, నియోజకవర్గం లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అమ్మవారి ప్రసాద విందు కార్యక్రమం జరిగింది.

# పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు విధించనున్న కేంద్రం



**న్యూఢిల్లీ:** భారత్‌లో పొగాకు ఉత్పత్తుల వినియోగంగా నానాటికీ పెరిగిపోతోంది. పొగాకు సంబంధిత వస్తువుల్లో యువత ఎక్కువగా సిగెరెట్లకు అలవాటు పడుతున్నారు. దీంతో చిన్న వయస్సులోనే చాలామంది క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. 'స్మోగింగ్ ఈజ్ ఇన్స్యూరస్ టూ హెల్త్' అని కేంద్రం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా స్మోకర్ పెద్దగా కేర్ చేయడం లేదు.ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు విధిస్తున్నారు. తద్వారా సిగరెట్ల అమ్మకాలను కట్టడి చేయాలని భావిస్తున్నాయి. అలాగే పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధించడం ద్వారా కేంద్రానికి సైతం భారీగా ఆదాయం వస్తుంది. దీంతో ఈసారి కేంద్రం సింగిల్ సిగరెట్ల విక్రయాలపై సంచలన నిర్ణయం తీసుకోబోతుందనే చర్చ తాజాగా నడుస్తోంది.భారత్ లో ధూమపానం చేసే చాలామంది ప్యాకెట్ కు బదులుగా ఒకటి.. రెండు సిగరెట్లను కొనుగోలు చేస్తుంటారు. విడిగా సిగరెట్ స్టిక్స్.. అన్ బ్రైడ్ పొగాకు ఉత్పత్తులను తక్కువ ఆదాయం కలిగిన వ్యక్తులు.. యువతే కొనుగోలు చేస్తున్నట్లు కేంద్రం భావిస్తోంది. సింగిల్ గా సిగరెట్లను కొనుగోలు చేయడం యువతకు అనుకూలంగా మారుతూ వారికి స్మోకింగ్ అలవాటు మారుతుందని సర్వేలు చెబుతున్నాయి.ఈ నేపథ్యంలోనే సింగిల్ సిగరెట్ల అమ్మకాలపై నిషేధం విధించేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. విమానాశ్రయాల్లో స్మోకింగ్ జోన్లను మూసివేయాలని కేంద్రం నిర్ణయం తీసుకోబోతుందని సమాచారం. తద్వారా ఆయా ప్రాంతాల్లో స్మోకింగ్ ను నివారించాలని ప్లాన్ చేస్తోంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంటుందని ప్రచారం జరుగుతోంది.దీంతోపాటు పొగాకు ఉత్పత్తులపై మరో భారీగా పన్ను విధించి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని కేంద్రం భావిస్తుందని తెలుస్తోంది. పొగాకు ఉత్పత్తుల ధరలను మరింత పెంచడం ద్వారా లక్షలాది మంది యువత వీటికి దూరమవుతారని చెబుతోంది.అయితే సింగిల్ సిగరెట్లపై నిషేధం విధిస్తే బ్లాక్ మార్కెటింగ్ పెరిగే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కేంద్రం ఎలా రియాక్ట్ అవుతుందో వేచి చూడాల్సిందే..!

# ప్రమాదాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి



**విజయనగరం:** రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది స్పందించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో ఆమె పలు మార్గదర్శకాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, కాలయాపన కారణంగా లేదా ఇతర కారణాల వల్ల ఒక్క వ్యక్తి కూడా చనిపోడానికి వీలులేదని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. తరచూ ప్రమాదాలు చోటు చేసుకొనే ప్రాంతాలకు సమీపంలో అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు, ఆసుపత్రికి వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్.ఐ.సి. కేంద్రంగా సేవలందించే ఐరాడ్ యాప్‌లో కూడా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాల నివారణ, రోడ్ల మరమ్మతుల విషయంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. జాయింట్ తనిఖీలు చేపట్టి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు.

సమావేశంలో జిల్లా ఎస్పీ దీపికా ఎం. పాటిల్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ వి. సుందర్, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, వైద్యారోగ్య శాఖ, పోలీసు శాఖ అధికారులు, ఐరాడ్ విభాగ జిల్లా మేనేజర్ శ్రీధర్, ట్రాన్స్‌పోర్టు అధికారులు, జాతీయ రహదారి విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీ మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటీషన్లు పరిష్కారంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదన్నారు.

**ఎస్డీజీలను నిరంతర ప్రక్రియగా అధికారులు పర్యవేక్షించాలి :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ) సూచికలైన విద్య, తల్లి బిడ్డల సంక్షేమం , 5 సం.ల లోపు తక్కువ బరువు గల పిల్లల సంక్షేమం , గ్రామ , వార్డ్ సచివాలయాలు ,15-19 సం.ల మధ్య వయస్సు గల కౌమార పిల్లలు, అదేవిధంగా గర్భస్థ మహిళల రక్తహీనత వివరాలు నమోదు, డ్రాపౌట్ విద్యార్థులు తదితర అంశాలపై మున్సిపల్ జోనల్ కమీషనర్లు మరియు మండల అభివృద్ధి అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఎస్డీజీలను నిరంతర ప్రక్రియగా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు . ఇకపై ఎస్డీజీ సూచికలపై తాను కూడా తరచుగా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

**అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు :** పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదుకు సంబంధించి దరఖాస్తుల దృవీకరణ రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని. అదేవిధంగా డూప్లికేట్ , అనర్హులను తొలగించాలని పేర్కొన్నారు. పొరపాట్లకు తావులేకుండా జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు . ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2023 (SSR-2023 ) పెండింగ్ క్లెయిమ్స్ త్వరగా పరిష్కరించాలని మండల అధికారులు , బిఎల్వోలను ఆదేశించారు . ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియలో వెనుకబడి ఉన్నామని , ఆధార్ మాత్రమే కాకుండా ఏదయినా నిర్దేశించిన 10 అధీకృత ధ్రువ పత్రాలతో అనుసంధానం చేయాలన్నారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 190 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె .యస్ .విశ్వనాథన్ , జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, మున్సిపల్ , పోలీస్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితుల ధర్నా




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితుల సంక్షేమ సంఘం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమ కోరికలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఇప్పటికే గ్రామం మీదుగా మూడు టవర్ లైన్లో ఓ గ్యాస్ లైన్ పోవడం వలన ఆర్థికంగా ఇబ్బందుల పాలయ్యా మన్నారు. రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయిన వారికి సెజ్ లో ఒక కుటుంబ సభ్యులకి ఉద్యోగం ఇవ్వాలని, గజానికి 25 వేల రూపాయలు చెల్లించాలని, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు స్థలాలు కోల్పోతున్న బాధితులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.